# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

బుధవారం 30, ఆగష్టు , 2023 — 16 పేజీలు


## పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణంతో రైతాంగానికి మహర్దశ




8లో.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## సమీపిస్తున్న జాతర..
# సమస్యలు పాతర



2 లో..



- కళ్యాణ కట్ట మరమ్మత్తులు ఎప్పుడో ..?
- తొలగించని కూలిన విద్యుత్ స్థంభాలు
- దొంగల పాలవుతున్న చేతి పంపులు, ఫ్యాన్లు
- గాలికి వదిలిన పూజారుల సమస్యలు
- జాతర సమీక్ష మరిచిపోయినట్లే ..?

## ఆశాలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని
# మంత్రి ఇల్లు ముట్టడి




16లో..

### సిఐటియు నాయకుల అరెస్టు

ప్రభాతవార్త- హన్మకొండ: ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇల్లు ముట్టడి చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు సిఐటియు నాయకులకు మధ్యన తోపులాట జరిగింది.

## కాంగ్రెస్ హయంలో కులవృత్తులను
# ఆదుకున్నది లేదు



- అన్ని వర్గాల వారిని ఆదుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం
- అర్హులందరికీ దశల వారీగా లక్ష సాయం అందిస్తాం..
- రానీ వారు ఎవరూ కూడా నైరాశ్య పడవద్దు..
- లక్ష రూపాయల ఆర్థిక సాయం నిరంతర ప్రక్రియ
- బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- పుట్ట మధుతోనే కాటారం రెవెన్యూ డివిజన్ సాధ్యమైంది
- జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్

కాటారం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ బిసీ బంధు పేరుతో అన్ని వర్గాల కులవత్తి దారులు ఉన్నతులుగా, ఆర్థికంగా ఎదగాలనే ధృడ సంకల్పంతో రూ.లక్ష పూర్తి సబ్సిడీని అందించేందుకు శ్రీకారం చుట్టారని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు.

## అర్హులందరూ ఓటర్‌గా
# నమోదు చేసుకోవాలి



ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి: జిల్లా కలెక్టర్ 8లో..

గోవిందరావుపేట ప్రభాతవార్త: అర్హులందరూ ఓటరుగా నమోదుచే సుకోవాలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, రానున్న ఎన్నికలలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం మండలంలోని లక్నవరం చెరువు పర్యాటక కేంద్రంలో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం
# చేసుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి : సెప్టెంబర్ 2న జరుగబోయే ముందస్తు జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు తమ సమస్యలను సద్వినియోగం చేసుకోవాలని



8లో..

## దెబ్బతిన్న రహదారులను
# పరిశీలించిన జిల్లా కలెక్టర్



8లో.. మరమ్మతులకు ప్రణాళికను అందించాలని అధికారులకు ఆదేశాలు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మంగళవారం పర్యటించారు. కాళేశ్వరం వెళ్లే రహదారిని ఆనుకోని ఉన్న బీరసాగర్ గ్రామానికి వెళ్లే రహదారిని పరిశీలించారు.

# సమీపిస్తున్న జాతర... సమస్యలు పాతర

మేడారం, ప్రభాతవార్త :
మహా జాతరకు వేలా అయిందని భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిస్సా, ఛత్తీస్‌గఢ్‌ల ఏరియాల నుంచి వాహనాలలో మేడారాన్ని సందర్శిస్తున్నారు. ఈ ఆదివారం ఆ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు గద్దెల ప్రాంతం, గద్దెల చుట్టు, ఐటీడీఏ క్యాంపు కార్యాలయం, చిలకలగుట్ట వెళ్ళే రోడ్డంతా నిండిపోయాయి. ఆరోజంతా భక్తులతో కిక్కిరిసి పోయింది. జాతర పరిసరాలు పట్టురాలకుండా పోయింది. జాతర సమీపిస్తుందని పలు దినపత్రికలలో చూసిన పొరుగు రాష్ట్రాలకు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారుస్తులు సెలవు దినాలలో మేడారానికి వచ్చి దేవతలకు మొక్కులు సమర్పిస్తున్నారు. మూడు రోజులు లేక రెండు రోజులు ఇక్కడే ఉండి విశ్రాంతి తీసుకొని ఆనందాన్ని పొందుతున్నారు. మహాజాతరకు ముందుగానే భక్తుల రాక ప్రారంభం అయ్యింది. భక్తులకు తొక్కిసలాట లేకుండా స్థానిక పోలీసులు సేవలందించారు. ప్రధాన రోడ్ల ప్రధాన గేట్లను తీసివేసారు. భక్తులు సులువుగా గద్దె దర్శనం చేసుకునే విధంగా ఉంచారు.

**సమస్యలు పాతర**

మేడారం పరిసరాలు గద్దెల ప్రాంగణంలో నెలకొన్న సమస్యలను అధికారులు పాతర వేసారనే ఆరోపణలు వస్తున్నాయి. ఐటీడీఏ క్యాంపు ఆఫీస్ వెనుకవైపు నుంచి జంపన్న వాగు వరకు గల విద్యుత్ స్థంబాలు అప్పటి వరదలకు కూలిపోయాయి. మరికొన్ని స్థంబాలు నెలకొరిగాయి. మరమ్మత్తుల పనులను చేయకుండా వదిలేసారు. ఏదో చేసామని కుంటు సాకు చూపిస్తూ అధికారులు వదిలేశారు. కానీ ఇంకా జాతర పరిసరాలలో కరెంటు స్థంబాలు అలాగే ఉన్నాయి. అటువైపు చూడటమే లేదంటున్నారు. జంపన్న వాగు ఒడ్డు వెంబడి వరదకు కూలిన కళ్యాణ కట్టలు మరమ్మత్తు చెపట్టకపోవడం, ధ్వంసమైన మరోక రెండు అదేవిధంగా ఉన్నాయి. ఎన్డోమెంట్ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదంటున్నారు. తలనీలాలు సమర్పించేందుకు వచ్చిన భక్తులకు నీడలేకనే ఎండలోనే సమస్య తీర్చుకుని వెళ్తున్నారు.

**గాలికి ఒదిలిన పూజార్ల సమస్యలు**

పూజారులు అధికారుల దృష్టికి తెచ్చిన సమస్యలను గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి మూడు జాతరల నుంచి సమస్యలను సమీక్ష సమావేశంలో మంత్రులు, జిల్లా కలెక్టర్ ముందుంచి తెలిపినప్పటికి పట్టింపే లేదు. కానీ ఇప్పటి వరకు పరిష్కారం కాకుండా పోతున్నాయి అంటున్నారు. మెమోరండాలు సమర్పించి, సమస్యలను తెలుపుతున్నా స్థానిక సమస్యలను పట్టించుకోకుండా పోతున్నారు. జాతర సమీపిస్తుందని తెలిపిన అధికారులు మాత్రం కనబడటు లేదు. రెండు రోజుల ఉందనగా హడావుడి చేసి పనులను మాత్రం ఎదురు నిలుపుకుంటున్నారు.

# మహబూబాబాద్ ఎస్పీగా చంద్రమోహన్

మహబూబాబాద్, ఆగస్టు29, ప్రభాతవార్త



మహబూబాబాద్ ఎస్పీగా గుండేటి చంద్రమోహన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం జిల్లా ఎస్పీగా చంద్రమోహన్ పదవిబాధ్యతలు చేపట్టారు. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన చంద్రమోహన్2012 గ్రూప్-1 అధికారిగా పోలీస్‌శాఖలో చేరారు. దేవరకొండ డీఎస్పీగా, కరీంనగర్ డిసిపి అడ్మిన్‌గా పనిచేసి ఇటీవలే నాన్‌క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొందాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని డిసిపి కార్యాలయంలో మల్టీ ఏజెన్సీ ఆపరేషన్ సెంటర్‌లో ఎస్పీగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా మహబూబాబాద్ ఎస్పీగా పనిచేస్తున్న శరత్‌చంద్రపవార్‌ను తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమికి బదిలీ చేశారు.

# విద్యార్థి చదువుకు మంత్రి ఎర్రబెల్లి ఆర్థిక సహాయం



రాయపర్తి, ఆగస్టు 29, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని పెరికేడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి పసుల రమేష్ పాండిచేరి యూనివర్సిటీ ఎమ్మెస్సీ బయోటెక్నాలజీలో సీటు దక్కించుకోవడం జరిగింది. కుటుంబం పేదరికం, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో తన చదువును కొనసాగించడానికి ఆర్థిక సహాయం చేయాలని మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆయన నివాసంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కోరగా తక్షణమే స్పందించిన మంత్రి విద్యార్థికి 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులకు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిన్నాల తారశ్రీ రాజబాబు, ఎంపిటిసి బండి అనూష, రాజబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర వీరస్వామి, ఉపసర్పంచ్ మంగిశెట్టి రాజు, పార్టీ నాయకులు బాషబోయిన సుధాకర్, యూత్ నాయకులు కిరణ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో
# మహనీయుల జయంతి

పరకాల, ఆగస్టు 29, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని అమరధామంలో మంగళవారం తెలుగు భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి, హాకీ మాంత్రికుడు క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, మున్సిపల్ వైస్ చైర్మన్ రెగూరి విజయ్‌పాల్ రెడ్డిలు మాట్లాడుతూ మహనీయులను మరువద్దని ప్రతి ఒక్కరూ వారిని స్మరించుకోవాలని అన్నారు. హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని భారత క్రీడాకారులకు పరిచయం అక్కర్లేని పేరు ధ్యాన్ చంద్ అని, 1928 ఆమ్ స్టర్ డామ్ ఒలంపిక్స్, 1932 సంవత్సరంలో లాస్ ఎంజెలిన్, 1936లో బెర్లిన్ ఒలంపిక్స్‌లో భారత్ వరుసగా 3 బంగారు పతకాలు గెలుచుకోవడంలో ధ్యాన్ యంద్ ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. 1905 ఆగస్టు 29 నాడు మహనీయుడు ధ్యాన్ చంద్ జన్మదినం పురస్కరించుకొని ఆయనను గౌరవిస్తూ జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటారని ప్రతి ఒక్కరు ఆయన బాటలో నడవాలి అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడు మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తి గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకువచ్చి నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్ని విలునూ తెలియజెప్పిన మహనీయుడు అని అన్నారు. గిడుటు వెంకట రామమూర్తి జయంతి పురస్కరించుకొని ఆగస్టు 29 తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నల్లెల జ్యోతి అనిల్, మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి దువ్వటి సుజయ్ రానా, జయశంకర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల రవి సామ్రాట్, నాయకులు గోవింద్ కుమార్, పసుల శ్రీనివాస్, మడికొండ సాంబయ్య, బొచ్చు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఉద్యోగి హక్కుల కోసం రోడ్డు ఎక్కాల్సిందేనా?

## మాజీ ఎమ్మెల్యే మద్దతు కోరిన రెండవ ఏఎన్ఎంలు



పరకాల, ఆగస్టు 29, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పాలనలో ప్రతి ఉద్యోగి తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కాలిన్న పరిస్థితి దాపురించిందని బిజెపి మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. మంగళవారం ఏఎన్ఎంల సమ్మె 14వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో వారు భిక్షపతి మద్దతు కోరి వినతిపత్రం సమర్పించారు. సెప్టెంబర్ 2న జరిగే సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మొలుగూరి భిక్షపతి మాట్లాడుతూ కేసిఆర్ ప్రతి ఒక్క ఉద్యోగిని మోసగిస్తున్నాడని ఆరోపించారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. రాష్ట్రంలో ఆరోగ్య శాఖ కీలకమైందని తెలిపారు. 14 రోజులుగా వారు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని దుయ్యబట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రియే సర్వాధికారాలు చేపట్టి మంత్రులను నామమాత్రం చేశారని విమర్శించారు. రాబోయే ఎన్నికలలో బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కి ప్రతి ఉద్యోగికి న్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు సునీత, రజిత, భాగ్యలక్ష్మి, కరుణ, కల్పన, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ఆధ్వర్యంలో
# రాఖీలు మిఠాయి పంపిణి

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

ఆధ్యాత్మికతకు నెలవు మన సాంప్రదాయాలకు పీట వేస్తూ ఎల్లప్పుడు





డివిజన్ రోజులకు చెరువలో ఉండే 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో డివిజన్ యావత్ ప్రజానీకానికి రాఖీ పౌర్ణమి సందర్భంగా ఇంటింటికి రాఖీలు, స్వీట్లు పంపిణి చేయనున్న తరుణంలో ప్రతి ఇంట అన్నా చెల్లెళ్ళ అనుబంధాలు, అక్కాతమ్ముళ్ళ అనురాగాలు ఎల్లవేళలా విరబూయాలని కోరుకుంటూ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సెప్టెంబర్ 1 నుండి అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

## అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్లను తనిఖీ చేసిన కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం, ఆగస్టు 29, ప్రభాతవార్త :

సెప్టెంబర్ 1 నుండి చేపట్టే అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్మీ సబ్ మేజర్ వర్జిలాల్ జట్‌తో కావాల్సిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని మొదటి దశ రాత పరీక్ష ఆన్‌లైన్ ద్వారా నిర్వహించగా 7397మంది అభ్యర్థులు ఎంపికైనారని వీరికి రెండో దశలో శారీరక, వైద్య పరీక్షలు సర్దార్ పటేల్ స్టేడియంలో జరుగుతాయన్నారు. బ్యారికేటింగ్ ఏర్పాట్లు టాయిలెట్ల ఏర్పాటు చేయాలన్నారు. ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. త్రాగునీటి ఇబ్బది లేకుండా చూడాలన్నారు. లైటింగ్ ఏర్పాట్లు చేసి కావాల్సిన వైద్యులు అత్యవసర మందులతో సిద్ధంగా ఉంచాలన్నారు. అభ్యర్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.




ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్‌రెడ్డి, మున్సిపల్ డిఈ రంగారావు,

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. మృత్యువాత పడుతున్న వందలాది పక్షులు

### -సమస్యపై ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదంటున్న గ్రామస్తులు





నల్లబెల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త

విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంతో తరుచు రెండు విద్యుత్ తీగలు తగిలి పక్షులు మృత్యువాత పడుతున్న సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాయిల్‌పల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి సమీపంలో వ్యవసాయ పొలాల మధ్యలో ఉన్నటువంటి విద్యుత్ స్తంబాల మధ్యలో ఉన్న విద్యుత్ తీగలు గత 15, 20 రోజుల క్రితం సంబంధించిన విద్యుత్ డిస్క్ అనే యంత్రం పగిలిపోవడంతో కాసారాలపై విద్యుత్ తీగలు పడి పక్షులు మృత్యువాత పడుతుండటంతో పాటు వ్యవసాయ పనులు చేసుకునే రైతన్నలకు సైతం ప్రాణాపాయం పొంచి ఉందని సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా సమస్యను పరిష్కరించకపోవడంతో ఆ విద్యుత్ వైర్లపై వాలిన రామచిలుకలు మృత్యువాత పడ్డాయి. నేడు పక్షులు మృత్యువాత పడిన విధంగా వ్యవసాయ పనులు చేసే రైతులకు ఇలాంటి ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని గ్రామస్తులు వాపోయారు. రోజువారి వ్యవసాయ పనుల్లో భాగంగా మధ్యాహ్నం వేళ రైతులు, రైతు కూలీలు సేద తీర్చుకోవడంతో పాటు భోజనం భుజిస్తున్న క్రమంలో ఈ పక్షుల కిల కిలలు, ప్రకృతి రమణీయత వారి బడలికను మరిచిపోయేలా చేసేవని అలాంటి పక్షులు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన మృత్యువాత పడటం బాధాకరమని అన్నదాతలు కన్నీటి పర్యాంత మయ్యారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి పక్షులకు, వ్యవసాయదారులకు ప్రాణహాణి కలగకుండా విద్యుత్ తీగలను యంత్రాలను నాణ్యతతో కూడిన పనులు చేయించి పరిష్కరించాలని గ్రామస్తులు, రైతులు కోరారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోయినట్లయితే పక్షులతో పాటు రైతన్నలకు ప్రాణ హాని జరిగే ప్రమాదం ఉందని వారు వాపోయారు.

# ఏఎన్‌ఎంలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

### -మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త

ఏఎన్‌ఎంలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. 2వ ఏఎన్‌ఎం లందరికీ బేషరతుగా రెగ్యూలర్ చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా గత కొన్ని రోజులుగా ఏఎన్‌ఎంలు చేస్తున్న నిరవధిక సమ్మెలకు మద్దతు తెలిపి న్యాయపరమైన డిమాండ్‌లతో చేస్తున్న సమ్మెకు అండగా నిలవాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కోరుతూ మంగళవారం వినతిపత్రాన్ని ఏఎన్‌ఎంలు సుజాత, యాకలక్ష్మి, చంద్రకళ, అనురాధ, రజిత, సుజాత, కవిత అందజేశారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి ఏఎన్‌ఎంలు ప్రారంభించుకోవడం జరిగిందని ఏఎన్‌ఎంలు చేస్తున్న సమ్మెను బిఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 1.520 ఏఎన్‌ఎంల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిందని అందులో 49 ఏళ్ల నిండిన వారికి అవకాశం కల్పించాలన్నారు. రెండు దశాబ్దాల నుంచి పని చేస్తున్న ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లోక్యేష్ నాయక్, నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఎంబాడి శివ గణేష్, కాంగ్రెస్ నాయకులు గోపు మహేందర్ రెడ్డి, బాల్ నాయక్, మైదం రాకేష్, కొర్ర రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపంతో మహిళా ఆత్మహత్య



నల్లబెల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త

తన అత్త బట్టలు ఉతకడం లేదని కోడలును మందలించడంతో మనస్థాపం చెందిన కోడలు క్షణికావేశంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని శనిగరం గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసుల కథనం ప్రకారం శనిగరం గ్రామానికి చెందిన మామిడిపెల్లి రమేష్ భార్య కవిత(30) మృతురాలి అత్త కేతమ్మ ఈ నెల 27న కోడలు బట్టలు ఉతకడం లేదని మందలించడంతో మనస్థాపానికి గురైన కవిత ఎవరు లేని సమయంలో ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమణించిన భర్త 108 ద్వారా నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించడంతో అక్కడి వైద్యులు వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఎంజిఎం ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయిస్తున్న తరుణంలో అప్పటికే విషమించి సోమవారం రాత్రి కవిత మృతిచెందింది. మృతురాలి సోదరుడు బొమ్మకంటి నర్సింహం అక్క మృతిపై ఎవరిపై అనుమానం లేదని పేర్కొనడంతో మృతురాలి భర్త రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ పేర్కొన్నారు.

## అనుమానంతో ఒకరి హత్య



స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:

అనుమానంతో వ్యక్తిని హత్యచేసిన సంఘటన మండలంలోని శివునిపల్లి గ్రామంలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఏసీపీ శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శివునిపల్లి గ్రామానికి చెందిన తీగల కరుణాకర్ హైదరాబాద్‌లోని సఫిల్‌గూడాలో ఒక ప్రైవేటు కంపెనీలు పనిచేస్తుంటాడని, కరుణాకర్ ఈనెల 25న తన స్వగ్రామమైన శివునిపల్లికి వచ్చిన తరువాత నుంచి అతని ఫోన్ స్విచ్ ఆఫ్‌గా ఉండడంతో అతని ఆచూకీ కోసం భార్య తీగల కవిత, కుటుంబ సభ్యులు వెతకగా మంగళవారం నమిలిగొండ గ్రామ పెద్దచెరువులో కరుణాకర్ మృతదేహం లభ్యమైందన్నారు. ఈసందర్భంగా తీగల కవిత, కుటుంబ సభ్యులకు అనుమానంతో అదే గ్రామానికిచెందిన చిక్కుడు నాగరాజు, అతని భార్య చిక్కుడు మమతను అదగడం జరిగిందని తెలిపారు. నాగరాజు భార్యతో కరుణాకర్ మాట్లాడడంతో అనుమానం పెంచుకుని ఈనెల 25శుక్రవారం సాయంత్రం శివునిపల్లి శివారులోని మామిడితోట దగ్గర ఉండగా అతనిని చంపి నెమలిగొండ చెరువులో పడవేసాడని తీగల కవిత అనుమానం వ్యక్తం చేసినట్లు ఏసీపీ తెలిపారు. తన భర్త కరుణాకర్ చావుకు చిక్కుడునాగరాజు, అతని భార్య మమత, వారి కుటుంబ సభ్యులు కారణమని ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



బచ్చన్నపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:

శుభకార్యానికి వెళ్లి వస్తూ కుటుంబ సభ్యులతో కలిసి రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు బైక్ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన బీబీనగర్ గ్రామం వద్ద జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. బచ్చన్నపేట మండలం బండనాగారం గ్రామానికిచెందిన బరాబరి శోభ(40) భర్త శ్రీనివాస్, కుటుంబ సభ్యులు అందరు కలిసి బీబీనగర్ వద్ద నివసిస్తున్నారు. సోమవారం రాత్రి అక్కడ ఓ శుభకార్యానికి కుటుంబ సభ్యులతో హాజరై వస్తుండగా బైక్ ఢీకొని తీవ్రంగా గాయపడిన శోభను హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామమైన బండనాగారం తీసుకవచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. మృతురాలుకు భర్త శ్రీనివాస్, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## అసంఘటిత కార్మికులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

### - ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్



నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త

అసంఘటిత రంగంలో ఉన్న హమాలీ కార్మికుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి హమాలీ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎల్.రూప్సింగ్ ఆధ్వర్యంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మార్కెట్ యార్డులో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సంవత్సరానికి రెండు జతల బట్టలు తెలంగాణలో అమలు చేస్తున్నారని అనేక సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తించే విధంగా లేబర్ శాఖ ద్వారా అమలు చేస్తున్నారని అన్నారు. మార్కెట్ యార్డులో పనిచేస్తున్న లెసెన్స్‌డు కార్మికులకు పెన్షన్ ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మార్కెట్ యాడ్డులో కార్మికులకు ఉపయోపగే మౌళిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాఘవులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, ఉపాధక్షుడు గుండెబోయిన కొమురయ్య, రాష్ట్ర నాయకులు బొల్లం ప్రసాద్, లక్ష్మయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు లేడీస్ హాస్టల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి



నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని ప్రైవేట్ లేడీస్ హాస్టల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. నర్సంపేట గౌట్ డిగ్రీ కళాశాల ఏబీఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి చింతం సిద్దు అధ్యక్ష వహించక ముఖ్య అతిథిగా బొట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఇలాంటి అనుమతి లేకుండా ఎక్కడ పడితే అక్కడ ప్రైవేటు లేడీస్ హాస్టల్ పేర్లతో విచ్చలవిడిగా విద్యార్థుల వద్ద నుండి నెలకు 3000 నుండి 4000 రూపాయలు వసూలు చేస్తూ కనీసం విద్యార్థులకు వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. విద్యార్థినీలకు ఇరుకు గదులతో ఉంచుతూ విద్యార్థులకు సరిపోను మరుగుదొడ్ల సౌకర్యాలు లేకుండా విద్యార్థులను ప్రైవేట్ హాస్టల్లో తీసుకొని విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థినీలకు సరైన వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ భూషన్, రవీందర్, చరణ్, తేజ, వినయ్‌కుమార్, రఘు, రామకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితిని చాటుకున్న కార్గో డ్రైవర్

### అభినందించిన మండల ప్రజలు



నల్లబెల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త

తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ కార్గో గూడ్స్ వాహనం డ్రైవర్ తన కర్తవ్యంలో భాగంగా మండలం లోని గుండ్లపహాడ్‌కు సరుకులు తీసుకొస్తున్న క్రమంలో మార్గమధ్యలో నారక్కపేట గ్రామానికి చెందిన ముత్తోజు కిరణ్ అనే వ్యక్తికి సంబంధించిన మొబైల్ ఫోన్ దొరకడంతో దానిని గుండ్లపహాడ్ గ్రామస్తుల సహాయంతో మొబైల్ యజమానికి కార్గో డ్రైవర్ అందించి తన నిజాయితీని చాటుకున్నారు. విషయం తెలిసిన మండల ప్రజలు కార్గో డ్రైవర్‌ను అభినందించారు. స్థానికులు కొండోజు వెంకటేశ్వర్లు తదితరుల ఆధ్వర్యంలో ఆ మొబైల్ ఫోన్‌ను యజమానికి అందించారు.

# విద్యాలయాలను ప్రభుత్వం విస్మరిస్తుంది

**-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య**

**-ప్రభుత్వ ఐటిఐ కళశాలను సందర్శించిన ఎంపిపి**

**కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త**

విద్యాలయాలను, సాకేతిక విద్యాలయాలను బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తుందని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళశాలను ఎంపిపి సమ్మయ్య సందర్శించారు. కళశాలలో నెలకొన్న సమస్యలను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కళశాలలో కనీస వసతులు లేకపోవడం, టాయిలెట్స్, ఫ్యాన్లు, కూర్చోవడానికి బెంచ్‌లు అదనపు తరగతి గదులు, కంప్యూటర్‌ల గదిలో ఏసీ సౌకర్యం, ఫ్లోరింగ్ చెడిపోయి ఉండడాన్ని గమనించారు. కళశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కలెక్టర్‌ని కోరి నిధుల మంజూరు కోసం ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మండల పరిషత్ నుంచి రూ.5లక్షల నిధులు కేటాయించి త్వరితగతిన మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారు. విద్యాలయాలను, సాంకేతిక విద్యాలయాలను తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోందని అన్నారు. ఐటిఐ కళశాలలో సరిపడా బోధన సిబ్బంది లేకపోవడంతో, విద్యార్థులు పూర్తి స్థాయిలో రావడంలేదని గుర్తించారు. అదేవిధంగా విద్యార్థులకు ఎంపిపి అవగాహన కల్పించారు. టైలరింగ్ డ్రెస్ మేకింగ్



కోర్సు లేకపోవడంతో ఈప్రాంత విద్యార్థులు అవకాశాన్ని కోల్పోతూ ఉపాధఇని కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వ ఐటిఐ కళశాల ప్రధాన సమస్యల పరిష్కారానికి రూ.50లక్షల నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారితో పాటు ఐటిఐ ప్రిన్సిపాల్ భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమునూరి రమేష్ రెడ్డి, గడ్డం కొమురయ్య, గడవేన దేవేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# కస్తూరిభాలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త**

తెలుగు భాషా దినోత్సవం, అంతర్జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలను కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గిడుగు వెంకటరామ్మూర్తి పంతులు, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినీలు టమాటాలతో తెలుగు భాషా దినోత్సవం అని అందంగా రూపొందించారు. తెలుగు భాషా గొప్పతనాన్ని గురించి, క్రీడల వలన ప్రయోజనాల గూర్చి అచ్చ తెలుగులో ఏవిధమైన



ఆంగ్ల పదాలు వాడకుండా విద్యార్థినీల చేత, ఉపాధ్యాయ బృందం చేత మాట్లాడించారు. తెలుగు భాషాకు సంబంధించిన పాటలు, ఉపన్యాసాలు జరుపుకున్నారు. క్రీడా దుస్తులు ధరించి విద్యార్థినీలు ఆటలు ఆడారు. అనంతరం ప్రిన్సిపాల్ చల్ల సునీత స్వయంగా రచించిన తెలుగు భాష గజల్స్, పాటల్ని తెలుగు అధ్యాపకురాలు పి.కవిత ఆలపించారు. క్రీడల గూర్చి పిఈటి తెలుగు భాష గురించి కవిత, తెలుగు భాష గొప్పతనాన్ని వర్ణిస్తూ, క్రీడల వలన ఉపయోగాల గూర్చి ప్రిన్సిపాల్ చల్ల సునీత మాట్లాడారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీత, రాజమణి, సుజాత, కవిత, రాజేశ్వరి, నళిని, స్వప్న, రజిత, అరుణ, నాజియా, మణిమాల, శిరీష, లక్ష్మి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## తాత్కలిక అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని దామెరకుంట సాంఘీక సంక్షేమ గురుకుల కళశాలలో కెమిస్ట్రీ, ఇంగ్లీష్ సబ్జెక్టుల తాత్కలిక అధ్యాపకుల కోసం ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళశాల ప్రిన్సిపాల్ అనురాధ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యూయేషన్ 55% ఉండి బిఈడి అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా పథకాన్ని అమలు చేసి ఆదుకోవాల్సిన అవసరం ఉందని బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి గుండాల మదన్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రైతులు ప్రకృతి వైరిత్యాలతో తీవ్రంగా నష్టపోతున్నారని లక్షల రూపాయల్లో నష్టం వాటిల్లితే ప్రభుత్వం కేవలం ఎకరాకు వేలల్లో మాత్రమే నష్టపరిహారం అందిస్తూ చేతులు దులుపుకుంటుందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికంటే ముందే పంటల బీమా ఇన్సురెన్స్ చేయించుకొని అనంతరం పథకం మాట ఊసెత్తనివ్వడం లేదన్నారు. ప్రస్తుతం నర్సంపేట డివిజన్‌లో పంట నష్టపరిహారం ఎకరాకు పదివేలు అందించడాన్ని తాము స్వాగతిస్తున్నామని కాని పంటల భీమా పథకాన్ని అమలు చేస్తే రైతుకు అధిక లాభం జరిగే అవకాశం ఉంటుందన్నారు. నష్టపరిహారం కంటి తుడుపు చర్య మాత్రమే అని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో రైతులు చెల్లించిన పంటల బీమా ఇన్సురెన్స్ ప్రభుత్వానికి కూడా చేయూతనిచ్చి ఆదుకుంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ ఒక్క రూపాయితో ఇన్సురెన్స్ చేయించి రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్నాడన్నారు. ఇదే మాదిరిగా తెలంగాణ ప్రభుత్వం కూడా రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు డ్యాగల శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎంల సమ్మెకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

**చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త**



గత కొద్ది రోజులుగా ఏఎన్ఎంలు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు అందిస్తామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించి న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలంటూ వైద్య ఆరోగ్య శాఖలోని రెండవ ఏఎన్ఎంలు గత కొద్ది రోజుల నుండి నిరవదిక సమ్మె చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ మేరకు మండలంలోని రెండవ ఏఎన్ఎంలు వనజ, మదురిమ, విజయకుమారి, మంజుల, పుష్పలత, స్వప్న తదితరులు స్థానిక మండల పార్టీ కార్యాలయంకు చేరుకొని తమకు మద్దతు ఇవ్వాలని వారు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సయ్యగౌడ్, వెంకటరెడ్డి, యాకయ్యగౌడ్, రమేష్‌యాదవ్, సిద్దెన రమేష్, తప్పెట రమేష్, అమిరుద్దిన్, లక్క రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీడా, బాషా దినోత్సవం

**నల్లబెల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త**



జాతీయ క్రీడా దినోత్సవం తెలుగు బాషా దినోత్సవం మంగళవారం మేడపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రదానోపాధ్యాయుడు ఆలూరి రామచంద్రు అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ధ్యాన్‌చంద్ మరో మహానుభావుని చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లో రాణిస్తే సంపూర్ణ ఆరోగ్యం అందుతుందని వారు సూచించారు. తెలుగుబాషా తల్లిలాంటిదని ఈ మాతృబాషను కాపాడుకోవడం మనందరి బాధ్య అన్నారు. పరబాషా వ్యామోహంలో పడి మాతృబాషను మరవద్దని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు రవీందర్, ఉపాధ్యాయులు బాల, మార్క కుమారస్వామి, నెహ్రూ, అశోక్, శంకరయ్య తదితర ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మిస్తే చర్యలు తప్పవు

**-కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు**

**-ఇండ్ల నిర్మాణలపై తహశీల్దార్ విచారణ**

**కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త**



ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మిస్తే చర్యలు తప్పవని కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు అన్నారు. మంగళవారం కాటారం మండలంలో ప్రభుత్వ ఇండ్ల నిర్మాణం చేపడుతున్న వారిని క్షేత్ర స్థాయికి వెళ్లి విచారణ చేపట్టారు. ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్న సదరు వ్యక్తులకు నోటీసులు జారీ చేశారు. ఈవిషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తహశీల్దార్‌తో పాటు రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ బానోత్ భాస్కర్, సిబ్బంది ఉన్నారు.

## చిన్నారులకు కూర్చీలు, పలకల పంపిణీ



**కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త**

స్వయం కృషి స్వచ్ఛంధ సంస్థ సభ్యుడు కొట్టె సతీష్-సుకన్య దంపతుల కూతురు శాన్వి త్రిష్ణ పుట్టినరోజు సందర్భంగా గారెపల్లిలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలలో గల 50మంది చిన్నారులకు కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ చేతుల మీదుగా కూర్చీలు, పలకలను బహుమతిగా అందజేశారు. అదేవిధంగా కాటారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ జవాన్ మనోహర్, వార్డు సభ్యుడు కొట్టె శ్రీహరి, స్వయం కృషి స్వచ్ఛంధ సంస్థ సభ్యులు సుమన్, రాజు, బాలరాజు, సందీప్, హైమద్, సాయి, వశీష్, అంజి, ప్రవీణ్, దీపక్, నరేందర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బిజేపి చేయూత

**కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త**



బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు కాటారం మండలంలోని కొత్తపల్లి తండాలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన అజ్మీర బాలకిషన్, ధరంసోత్ గాసిరామ్ కుటుంబ సభ్యులను బిజేపి నాయకులు పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబాలకు 25కిలోల బస్తా చొప్పున సహాయం అందజేశారు. ఈపరామర్శలో బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, నాయకులు పూసాల రాజేంద్ర ప్రసాద్, బొంతల రవీందర్, బొగ్గుల నాగరాజు తదితరులు ఉన్నారు.

# చిరు వ్యాపారులకు,ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

**-రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**ప్రభాతవార్త-హన్మకొండ:**

చిరు వ్యాపారులకు,ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో చిరు వ్యాపారులు, ఆటో డ్రైవర్స్,వార్తక సంఘముల ప్రతినిధులతో రోడ్డు ట్రాఫిక్ నియమనిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ గతంలో ఆలో డ్రైవర్స్,స్ట్రీట్ వెండర్స్ను పోలీసులు ఇబ్బందులకు గురి చేసే వారని కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రజల భాగస్వామ్యంతో ఫ్రెండ్లీ వాతావరణం ఏర్పడే విధంగా ఫ్రెండ్లీ పోలీస్ సింగ్ తీసుకోచ్చారని అన్నారు.వ్యాపారులు,చిరు వ్యాపారులు తమ వ్యాపారాన్ని కొనసాగిస్తూనే నగరం అందంగా అభివృద్ధి చెందేందుకు సహకరించాలని కోరారు. స్ట్రీట్ వ్యాపారాలు కొనసాగించుకునేందుకు నగరంలో కొన్ని ప్రదేశాలు ఏర్పాటు చేశామని ఆ వెండర్స్ జోన్లోనే వ్యాపారాలు కొనసాగిస్తూ ట్రాఫిక్కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించడం వల్ల క్షేత్రస్థాయిలో ఉండే సమస్యల పరిష్కారానికి అవకాశం అభిస్తుందని అన్నారు.ఇలాంటి సదస్సులు తరచుగా నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ



తీసుకుందామి అన్నారు.వర్తక వ్యాపారులు,స్ట్రీట్ వెండర్స్, ఆటో డ్రైవర్స్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండడం ద్వారా ప్రమాదాలు తగ్గించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగానాథ్, వరంగల్ మున్సిపల్ కమీసనర్ రిజ్వాన్ భాషా, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, డిప్యూటీ కమిసనర్ ఆఫ్ పోలీస్ బారి మైనార్టీ కమిషన్ సభ్యుడు దర్శన్ సింగ్, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, ఆటో డ్రైవర్ యూనియన్ ప్రతినిధులు, చిరు వ్యాపారుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

**ప్రభాతవార్త- హన్మకొండ:**

బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామిని సరైన విధంగా అమలు చేయలేదని టిడిపి వరంగల్ పార్లమెంట్ అధ్యక్షులు అర్షనపల్లి విద్యాసాగర్రావు అన్నారు. మంగళవారం టిడిపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు హామీలను నిరసిస్తూ వరంగల్ అడీషనల్ కలెక్టర్ (లోకల్ బాడిస్) డా.అశ్విని.తానాజీ వాకడేకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ మామునూర్ ఎయిర్ పోర్టుకు అవసరమగు పూర్తి స్థాయిలో స్థల సేకరణ చేసి ప్రభుత్వ అనుమతులతో 30 రోజుల్లో పున:ప్రారంబించాలని అన్నారు.



అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు అయినా గీసుగొంగ మండలంలో అసంపూర్తిగా ఉన్న చేనేత టెక్స్టైల్ పార్కు పూర్తి స్థాయిలో నిర్మాణం చేసి వేలాది మందికి ఉద్యోగాలు కల్పించాలన్నారు. వరంగల్, హనుమకొండ, కాజీపేటలను మూడు నగరాలను కలుపుతూ నియో రైలు ప్రాజెక్టు హామి ఏమైందని విద్యాసాగర్రావు అన్నారు. తెంగాణకు రెండవ రాజదాని అయిన ఉమ్మడి వరంగల్ జిల్లాను అభివృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్లక్ష్యం వహిస్తూ అభివృద్ధి నిరోధకులుగా మారారని విద్యాసాగర్రావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బండి పూల్లయ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి యండి రహీమ్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు జి.జియల్ శ్రీధర్, బర్ల యాకుబ్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నల్లకుంట రవికుమార్, పార్లమెంట్ కోశాధికారి కాగితాల జయశంకర్, పార్లమెంట్ కార్యదర్శులు మాడగాని మనోహర్, హరిదాస్యం సురేష్, రాష్ట్ర టియన్టియూసి ప్రధాన కార్యదర్శి కుసుమ శ్యాంసుందర్, నాయకులు, కలమాల మమేందర్, కిన్నెర సుధాకర్, తోట రమేష్ తదితరులు ఉన్నారు.

# గిరిజనులకు ఇచ్చిన హామీలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

**- తెలంగాణ గిరిజన సమాఖ్య ర్ట్రాష ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్**

**ప్రభాతవార్త- హన్మకొండ:**

గిరిజనులకు ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదిర్శ రమావత్ అంజయ్య నాయక్ అన్నారు. గిరిజన సమాఖ్య హనుమకొండ జిల్లా జనరల్ బాడీ సమావేశం గిరిజన సమాఖ్య అధ్యక్షురాలు ఎల్.రమాదేవి అధ్యక్షతన మంగళ వారం బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో జరిగింఇ. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్ మాట్లాడుతూ మొదటి నుండి గిరిజనులకు మోసం చేస్తున్న కేసిఆర్కు రాభోయే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గిరిజనులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని మాట మార్చారని రాష్ట్రంలోని పోడు భూముల సమస్యలను శాశ్వత పరిష్కారం అని చెప్పి కొద్ది మందికి హక్కు పత్రాలు ఇచ్చి చేతులు దులుపు కున్నారని అన్నారు. భూమికి యాజమానులు మాత్రమే కేవలం అనుభవదారులు మాత్రమేనని ఇప్పుడు మాట్లాడుతున్నారని, దీంతో సమస్య మళ్ళీ జఠిలమయ్యే ప్రమాదం ఉందన్నారు. గత మూడు సంవత్సరాల నుండి గిరిజన రుణాలను ఇవ్వాలని ముఖ్యమంత్రి గిరిజనుల తలరాత మారుస్తాననటం మోసపూరిత వాగ్ధానాలు




ప్రపంచంలో కేసిఆర్ను మించిన ఉచిత హామీల సీఎం ఇంకెవరు లేరని చరిత్రలో మిగిలపోతారని అంజయ్యనాయక్ అన్నారు. ఈ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మాలోతు శంకర్ నాయక్, కేతావత్ రాము, గిరిజన సమాఖ్య నిర్మాణ బాధ్యులు ఎల్లేష్, గిరిజన నాయకులు అంబి సాంబయ్య, స్వరూప, బుజ్జమ్మ, లక్ష్మి, మంగి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండాపురం బిఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి, ఆగస్టు 29, ప్రభాతవార్త**

మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రామగిరి వెంకటాచారి, గాదె కుమారస్వామి, వార్డుమెంబర్ గాదె పెంటమ్మ, మహిళా సంఘం నాయకురాలు చిన్నపెల్లి పార్వతమ్మ, గాదె ఉప్పలయ్య, చిన్నపల్లి కిష్టయ్య, గాదె ఉప్పలయ్య, మేడి బిక్షం, కొండేటి బిక్షం, కొండేటి వెంకన్న, దొనగాని వెంకన్న, మేడి రాము, గాదె కుమార్, గాదె యాకయ్య, గాదె యాకాంత, గాదె లక్ష్మి, మేడి లచ్చమ్మ, గాదె ఎల్లమ్మ, కొండేటి ఎల్లమ్మ, కొండేటి ప్రమీల, కూరపాటి వెంకటమ్మ, కొండేటి వెంకటమ్మ, గాదె సుగుణమ్మ, మంగళవారం బిఆర్ఎస్ పార్టీని వీడి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝూన్సీ రెడ్డి సమక్షంలో తొర్రూరులోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని ఆమె కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనగందుల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను పరిశీలించిన ఎంపిపి

**రాయపర్తి, ఆగస్టు 29, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఆవ రణంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యువతకు ఉచితంగా అందిస్తున్న డ్రైవింగ్ లైసెన్స్ మేళాను మంగళవారం ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా 200 మంది యువతకు లెర్నింగ్ లైసెన్స్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు ఐత రామచందర్, ప్రోగ్రాం ఇంచార్జిలు అశ్రఫ్పాషా, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చంద్రు రామ్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, యూత్ నాయకులు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో భారత కీర్తిపతాకం ఎగరాలి

**-ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్**

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 29 ప్రభాతవార్త :**



జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో భారత కీర్తి పతాకం ఎగరాలి అని కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వ విద్యాలయ క్రీడా ప్రాంగణంలో క్రీడా కార్యాదర్శిని ఆచార్య టి.సవితా జ్యోత్స్న అధ్యక్షతన "మేజర్ ధ్యాన్ చంద్ జయంతి" సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. యువత చదువులతోపాటు క్రీడలపై కూడా శ్రద్ద వహించాలని, కళాశాల స్థాయిలో నుంచి ఆసక్తి కనబరచాలని, తద్వారా శారీరక ఆరోగ్యంతోపాటు ఒక క్రమశిక్షణ అలవడుతుందని ఆయన అన్నారు. అత్యంత యువ జనాభా ఉన్న మనదేశంలో క్రీడలను ప్రోత్సహించే దిశగా అడుగులు వేయాలని అన్నారు. మేజర్ ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి వేడుక

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 29 ప్రభాతవార్త :**



యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తెలుగు వ్యవహారి భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి 160వ జయంతి సందర్భంగా మంగళవారం తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవహారిక భాషా పితామహుడు, నవరసభాషా సృష్టికర్త, రామ్మూర్తి జీవితం తెలుగు వ్యవహారిక భాషకోసం ప్రాచీన కవులతోయుద్ధం చేసిన మహనీయుడు, వ్యాగ శాసనుడు, తెలుగు శాస్త్రవేత్త వారిసేవలు తెలుగు భాషకు ఎంతో అభివృద్ధి చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ కర్రె సదాశివ్, డాక్టర్ సతీష్, డాక్టర్ జుల సత్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీసెల్ డైరెక్టర్గా డాక్టర్ కనీజ్ ఫాతిమా కొనసాగింపు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 29 ప్రభాతవార్త :



కేయూ మౌలానా ఆజాద్ సెంటర్ ఫర్ మైనార్టీస్ ఎంపవర్మెంట్ సెల్ సంచాలకులుగా సెరికల్చర్ విభాగానిక చెందిన డాక్టర్ కనీజ్ ఫాతిమాను కేయూ వైస్ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ కనీజ్ ఫాతిమాకు యూనివర్శిటీ అధ్యాపకులు, సెరి కల్చర్ విభాగపు అధ్యాపకులు బోధనేతర సిబ్బంది అభినందనలు తెలియచేశారు.

## కేయూ దూరవిద్య డిగ్రీ పరీక్షలలో 33మంది డిబార్

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 29 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్శిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ పరీక్షలలో 33మంది విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో నిర్మల్ పభుత్వ డిగ్రీ కాలేజీ పరీక్షాకేంద్రం నుంచి ఒకరు, జనగామ ఏబీవీ డిగ్రీ కళాశాలలో 28మంది, ఎన్జీ కాలేజీ నల్గొండలో నలుగురు డిబార్ చేసినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు.

# ప్రతిపక్ష నాయకులకు ప్రజలు తరిమికొడుతారు

**-చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పెద్ది**

చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త

నాడు గ్రామాలకు వచ్చి రైతులకు హామినిచ్చి పత్తా లేకుండా పోయినా ప్రతిపక్ష నాయకులను ప్రజలు తరిమికొట్టే సమయం ఆసన్నమైందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అమీనాబాద్ రెవిన్యూ గ్రామ పరిధిలో రైతులకు పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతిపక్ష పార్టీలపై ఘాటుగా స్పందించారు. ముమ్మాటికి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా రైతుల సంక్షేమమే ద్యేయంగా ముఖ్యమంత్రి పథకాలు ప్రవేశపెడుతున్నాడన్నారు. ఇలాంటి ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు దుష్ప్రచారం చేస్తే సహించేది లేదన్నారు. గతంలో మండలంలో వడగండ్ల వానకు పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. అప్పుడు అధికారంలో ఉన్న కేంద్రమంత్రి పరామర్శించి, హామిలిచ్చి ఇప్పటి వరకు అడ్రస్ లేకుండా పోయారన్నారు. అలాంటి వారికి గ్రామాలకు వచ్చే అర్హత లేదన్నారు.

**అమీనాబాద్‌కు అత్యధిక పరిహారం నిధులు మంజూరి..**

నియోజకవర్గంలో అమీనాబాద్ రెవిన్యూ గ్రామానికి అత్యధిక నష్టపరిహారం నిధులు మంజూరి అయ్యాయన్నారు. నేరుగా ప్రభుత్వం ఖజానా నుండి తెచ్చుకునే సర్వ హక్కులు తమకే ఉన్నాయన్నారు. గ్రామ పరిధిలో రెండు కోట్ల 65లక్షల పరిహారం చెక్కులు బాధిత రైతులకు అందిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో జరిగిన తుపాన్లతో దెబ్బతిన్న పంటలను స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చి పరిశీలించాడన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు పరిహారం అందిస్తున్నామన్నారు. అంతేకాక 40 ఏండ్ల కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చేయని అభివృద్ధి తన హయాంలోనే జరుగుతుందన్నారు. నాటి పాలకులు కమీషన్ల



కోసం ఆరాట పడ్డారన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. అంతేగాక 50 శాతం సబ్సిడితో అందుబాటులో ఉన్నటువంటి రైతు వ్యవసాయ యంత్రాలను రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు, జడ్పిటిసి బానోతు పత్తినాయక్, రైతుబంధు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, సొసైటి చైర్మన్ మురహరి రవి, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, రైతుబంధు జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, ఎంపిటిసి కదారి సునిత సాయిలు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు బాల్నె వెంకన్న, వీరారెడ్డి, రామ్‌రెడ్డి, జక్క అశోక్, స్వామినాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో అభ్యాసనాభివృద్ధికై ఉన్నతి కార్యక్రమం

**-డీఈవో వాసంతి**

నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త

ఉన్నత పాఠశాలల్లో 6వ తరగతి నుండి 9వ తరగతి చదువుచున్న విద్యార్థులలో అభ్యాసనాభివృద్ధికై ఉన్నతి కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి డి.వాసంతి అన్నారు. నర్సంపేట మండలంలోని మహేశ్వరం శివాణి పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం భౌతిక శాస్త్రం, హింది, ఆంగ్లం సబ్జెక్టులు బోధన చేయు ఉపాధ్యాయులకు ఉన్నతి ద్వారా శిక్షణ శిబిరంను



డీఈవో వాసంతి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ విద్యాశాఖ డీఎస్‌సిఆర్‌టి ఆధ్వర్యంలో ఉన్నతి పాఠశాలలోని విద్యార్థులకు కనీస సామా ర్థ్యాల సాధనకై అభ్యాసనాభివృద్ధి పెంపొందించటం కోసం ఉపాధ్యాయులకు మూడు రోజులు శిక్షణా ఇవ్వడం జరుగుతుంద న్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు గుణాత్మక విద్యా అందించాలన్నారు. ఉన్నత పాఠశాలలోని అన్ని సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ దఫాల వారిగా ఉంటు ందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధి కారి రత్నమాల, కోర్సు డైరెక్టర్లు, కొర్ర సారయ్య, మంగ్యా, డీఆర్పిలు, శ్రీనివాస్, లక్ష్మణ్, బాలాజీరావు, సురేష్, అశోక్, అనుపమ, కృష్ణమూర్తి, జోగయ్య, గురుదేవ్, రాజు, ముజుబూర్ రహిమాన్‌లు స్కూల్ కరస్పాండెంట్లు సుబ్బారావు, కంభంపాటి ప్రతాప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గానికి అండగా ఉంటా

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త

అనేక రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మిక వర్గానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటూ అసంఘ టిత రంగ కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అమలు తెలంగాణ రాష్ట్రంలో అమలువుతున్నాయని నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ యూనియన్(బిఆర్‌టియు) సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రవేట్ స్కూల్ డ్రైవర్స్ ముఖ్య భూమిక పోషించారని వారికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధా న్యత ఇచ్చే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ, యూనియన్ అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి సకినాల రవి, నాయకులు వెంకన్న, రాజు, కుమారస్వామి, పాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

నల్లబెల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త

సెప్టెంబర్ 1న యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ మహా ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు టి.రఘువీర్, మహేందర్‌రెడ్డి, కందుల గోవర్ధన్, ఎస్‌ఏ రావూఫ్, కిషన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ పీఆర్సీ కమిటీ వేయాలని జులై 1 నుండి ఐఆర్ మంజూరి చేయడంతో పాటు ఐటి పరిమితిని పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను మానుకోవాలన్నారు. సిపిఎస్ రద్దు చేయని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని ఇందులో భాగంగానే సెప్టెంబర్ 1న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మహాధర్నా కార్యక్రమం ఇందిరా పార్కులో జరుగుతుందని విజయవంతం చేయాలన్నారు.

## ఘనంగా తెలుగుబాష దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండలంలోని స్థానిక కస్తూర్బా గాంధీ గురుకులంలో తెలుగు బాష దినోత్స వ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు స్పెషల్ ఆఫీసర్ జ్యోతి ఆధ్వర్యంలో బాషోద్యమ సంస్కర్త, పితామహుడు పిడుగు రామ్మూర్తి జయంతి వేడుకల్లో స్వయంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ మేరకు తెలుగు బాష గొప్పతనాన్ని వ్యవహారిక బాషోద్యమ తీరును తెలుపుతూ వ్యాసరచన, ఉపాన్యాస కవితలను పద్యాలను వినిపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు తేజస్విని, సరస్వతి, దేవిక, విపంచి, ఉమ, మౌనికలు పాల్గొన్నారు.

## పాతముగ్దుంపురంలో ఇరు పార్టీల బాహాబాహి

చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త

ఇరుపార్టీల మధ్య బాహాబాహి జరిగిన ఘటన మండలంలోని పాతముగ్దుంపురం గ్రామంలో సోమవారం రాత్రి నెలకొంది. గ్రామంలో ఇటీవలే దళితబంధు ఎంపికలో అవకతవకలు నెలకొన్నాయంటూ పలువురు యువకులు కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపణలు చేశారు. అలాగే ఇదే గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉపసర్పంచ్‌తో పాటు మరికొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో ఈ గ్రామంలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఎన్నికల ముందు ఉచిత పథకాలు, రుణాల పేరుతో ఆశ చూపెట్టి కార్యకర్తలను పార్టీ పిరాయింపులు చేయిస్తున్నారని దానికి ప్రతీకగా లబ్ధిదారుల ఎంపిక అంత మోసమని ఇటు బిఆర్ఎస్, అటు కాంగ్రెస్‌కు చెందిన ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలకు దిగారు. ఈ క్రమంలో ఆవేశానికి లోనైన ఇరువురు ఒకరిపై ఒకరు చేయి చేసుకున్నట్లు తెలుస్తోంది. కావాలనే కవ్వింపు చర్యలకు పాల్పడి తమపై దాడులు చేశారని బిఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తుండగా అధికార బలంతో తమపై దాడి చేశారని కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు. పరస్పరం ఫిర్యాదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# నర్సంపేట వార్త

## వడగండ్ల నష్టపరిహార చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే

నెక్కొండ, ఆగస్టు 29, ప్రభాతవార్త



ప్రస్తుత సంవత్సరం మార్చి నెలలో కురిసిన అకాల వడగండ్లతో నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ చెక్కులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి ఇన్పుట్ సబ్సిడీ ద్వారా నష్టపోయిన రైతులకు చెక్కుల ద్వారా ఆర్థిక సాయం అందించిన ఘనత ఒక్క కేసిఆర్‌కే దక్కిందని ఈ సంవత్సరం 2023 జనవరి నెలలో నర్సంపేట నియోజకవర్గంలో ఆకస్మికంగా కురిసిన వడగండ్ల వానకు నర్సంపేట రైతులకు తీవ్ర నష్టం వాటిల్లడం జరిగింది. పంట ఏదైనా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు పదివేల రూపాయల చొప్పున ఇస్తామని ఆనాడు ముఖ్యమంత్రి కేసిఆర్ మాట ఇచ్చాడు. రైతులకు ఇచ్చిన హామి మేరకు నేడు నర్సంపేట నియోజకవర్గంలో ఇన్పుట్ సబ్సిడీ చెక్కులను అందించే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అందులో భాగంగా నెక్కొండ మండలానికి గాను రూ.6 కోట్ల 29 లక్షల ఇన్పుట్ సబ్సిడీ విడుదల కాగా నేడు దీక్షకుంట్ల క్లస్టర్ గ్రామాల్లో నష్టపోయిన బాధిత రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణి చేశారు. 1443 మంది రైతులకు 1,44,50,000 రూపాయల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సరోజ హరికిషన్, ఎంపిపి రమేష్, పిఎసిఎస్ చైర్మన్లు మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, సంగాని సూరయ్య, ఎంపిటిసి లింగాల అజయ్, తాటిపెల్లి శివకుమార్, వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు, సర్పంచ్‌లు, క్లస్టర్ల బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకుల మోసపూరితపు హామీలను ప్రజలకు తెలియజేయాలి

**-మాజీ ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి**

నెక్కొండ, ఆగస్టు 29, ప్రభాతవార్త



అధికార పార్టీ నాయకులు చేస్తున్న మోసపూరిత హామీలను ప్రజలకు తెలియచేసే అవగాహన పరచాలని ఏఐసిసి సభ్యులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం నెక్కొండ మండలం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో రాబోయే ఎన్నికలకు కార్యకర్తలకు దిశా నిర్దేశం నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చేశారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు చేస్తున్న మోసపూరి తపు హామీల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. బంధుల పేరుతో ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. నర్సంపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే పథకాలన్నింటిని విస్తృతస్థాయిలో ప్రజలకు తెలియజేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, రామానంద్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్, పెండ్యాల హరిప్రసాద్, బండి శివకుమార్, రాచకొండ రఘు, ఈదునూరి సాయికృష్ణ, శంకర్, నాయక్, కిరణ్ గౌడ్, తిరమల నాయక్, గై లక్ష్మణ్, మాధవ శ్రీనివాస్, రావుల మహిపాల్ రెడ్డి, సింగం ప్రశాంత్, రామారావు శిరీష్, రామ్ తాటిపర్తి నాగేంద్రమ్మ, సముద్రాల కనుకయ్య, మంకాల రత్నం, ఈదంపాక ప్రకాశం, పోలిశెట్టి భాను ప్రకాష్, ఈదునూరి దిలీప్, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# ఈసారి హ్యాట్రిక్ సాధించేనా..?

**•నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలు •నియోజకవర్గ ప్రజలు ఈసారి సహకరించేనా ? •ప్రజాదారణే తనను గెలిపిస్తుంది అంటున్నా సీతక్క**

**ములుగు, ఆగస్టు 29, ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా సీతక్క పేరును పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. కా ంగ్రెస్ పార్టీలో జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం ములుగు ఎమ్మెల్యేగా పనిచేస్తున్న సీతక్క ఒక్కరే ములుగు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ములుగు నియోజవర్గంలో ఎమ్మెల్యే సీతక్క ఎదురులేని లీడర్‌గా ఎదిగింది అనడంలో సందేహం లేదు. ఇటు ములుగు జిల్లాతో పాటు ఉ మ్మడి వరంగల్ జిల్లా, రాష్ట్ర స్థాయి రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటుంది. ములుగు జిలా ్ల స్థాయి నుండి రాష్ట్ర నాయకురాలుగా, ప్రస్తుతం జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శిగా కాంగ్రెస్ పార్టీలో కీలకమైన వ్యక్తిగా ఎదిగింది. జనశక్తి పార్టీ నుండి లొంగిపోయిన ఆమె చంద్రబాబు ఆశీర్వాదంతో రాజకీయ రంగప్రవేశం చేసి సీతక్క 2009 లో టిడిపి నుండి పోటీచేసి ములుగు ఎమ్మెల్యేగా గెలుపొందారు. అప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రం ఆవిరా ్భవం



కావడంతో 2014 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి అజ్మీర చందూలాల్‌కు కేసిఆర్ కేటాయించడం, కాంగ్రెస్ పార్టీ నుండి సీతక ్క పోటీలో ఉండగా అజ్మీర చందూలాల్ సీతక్కపై భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆ తరువాత జరిగిన పరిణామాలలో 2018 వ సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి అజ్మీర చందూలాల్‌పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మరోసారి పోటీలో నిలిచిన సీతక్క భారీ మెజార్టీతో గెలుపొందారు. ఫైర్ బ్రాండ్‌గా పేరొ ంది, నిత్యం ప్రజాసేవకే అంకితమైన ములుగుఎమ్మెల్యే సీతక్క ఈ సారి హ్యాట్రిక్ సాధించేనా ? అనే విషయంపై పలువురు చర్చించుకుంటున్నారు. ములుగు అసెంబ్లీ స్థానాన్ని ఎలాగైన బిఆర్ఎస్ కైవసం చేసుకోవాలని పట్టుదలతో పార్టీ అధిష్టానం ఉంది. ఈ క్రమంలో ఉద్యమ నేపథ్యం కలిగిన కుటుంబం నుండి వచ్చిన ప్రస్తుత జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతిని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ముందుగానే ప్రకటించింది. అదే దిశగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పలా ్ల రాజేశ్వర్ రెడ్డిలు మంగళవారం రోజున ములుగులో సమావేశం ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే ములుగు ఎమ్మెల్యే బిఆర్ఎస్ సమావేశం జరిగిన మరునాడే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సీతక్క అభ్యర్థితా ్వన్ని ఖరారు చేశారు. ఈ మేరకు సీతక్క ములుగులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మంత్రులపై ఆ పార్టీ వ్యవహార తీరుపై మండిపడ్డారు. ములుగులో ఏపాటి అభివృద్ధి జరిగిందో చెప్పాలని ఆమె మంత్రులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ గ్రామాల్లో తిరుగుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో తాను ముందున్నానని ఆమె తెలిపారు. కరోనా సమయంలో గ్రామాలు తిరుగుతూ నిరుపేద ప్రజలకు నిత్యావసర వస్తువులు అందజేసి ఆదుకున్నానని, ప్రధానంగా ఆదివాసీ గిరిజన గ్రామాలకు అటవీ ప్రాంతంలో కాలిబాటన, ఎడ్లబండ్లపై వెళ్లి వారికి సరుకులు అందజేశానని పేరొ ్కన్నారు. ములుగు నియోజకవర్గ ప్రజల ఆదరణ, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన వైఫల్యాలే తనను గెలిపిస్తాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నించే గొంతుక వెళ్లకుండా బిఆర్ఎస్ నాయకులు కుట్ర చేస్తున్నారని ఆమె ఆవేదన చెందారు. ఎవరెన్ని కుట్రలు చేసిన ములుగు నియోజవర్గ ప్రజల ఆశీస్సులతో తిరిగి ఎమ్మెల్యేగా గెలిచి తీరుతానని




## ములుగులో జరిగిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి



ములుగు ఎమ్మెల్యే సీతక్క

ములుగు, ఆగస్టు 29, ప్రభాతవార్త : ములుగులో కొత్తగా జరిగిన అభివృద్ధి ఏమిటో మంత్రులు చెప్పాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగు రంగుల గోడలు కాదని అన్నారు. పక్క జిల్లాలో జరిగిన అభివృద్ధి కంటే ములుగు జిల్లాలో కొత్తగా జరిగిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. పైలట్ ప్రాజెక్టు కింద ములుగు హెల్త్ ప్రొఫైల్ ప్రారంభించి రక్తాలు గుంజుకుంటున్నారు కాని రిపోర్టులు మాత్రం ఇవ్వడంలేదని తెలిపారు. కోట్ల రూపాయలు వెచ్చించి రేడియాలజీ సెంటర్ ప్రారంభించి ప్రక్కన పెట్టారని ఆమె అన్నారు. విభజన చట్టంలో ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్శిటీ కేటాయించి పదేళ్లు అయిందని, తరగతులు ప్రారంభం కాలేదని తెలిపారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటేనని, త్యాగాలు మావి, బోగాలు బిజెపి, బిఆర్ఎస్‌వా అని ఆమె ప్రశ్నంచారు. తెలంగాణ రాష్ట్రం దొరలపాలన కొనసాగుతుందని, 1200 మంది విద్యార్థుల ఆత్మబలిదానాల కారణంగా గద్దెనెక్కిన కేసిఆర్ ఇచ్చిన హామీలను విస్మరించారని అన్నారు. ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు, గిరిజన, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ ఏమైందని సీతక్క పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డివిరిచిందని ఆవేదన చెందారు. ప్రజాసేవకురాలిగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ వారి అభిమానాన్ని చూరగొన్నానని సీతక్క తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం ధరణి వ్యవస్థను తీసుకువచ్చి ప్రభుత్వ భూములను అమ్ముకుంటూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, నాయకులు రవి చందర్, వంగ రవియాదవ్, చాంద్ పాషా, చిటమట రఘు, చింతనిప్పుల బిక్షపతి, జడ్పీటీసీలు, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## సీతక్కకు వినతి పత్రం అందించిన ఏఎన్ఎంలు

**ములుగు, ఆగస్టు 29, ప్రభాతవార్త :** సెకండ్ ఏఎన్ఎంలు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సమ్మె మంగళవారం నాటికి 14 వ రోజుకు



చేరింది. సమ్మె శిభిరానికి మద్దతు తెలిపేందుకు వచ్చిన ములుగు ఎమ్మెల్యే సీతక్క ప్రజా సంఘాల, ఏఎన్ఎంలు వినతి పత్రం అందజేశారు. సెప్టెంబర్ 2వ తారీఖున జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి అందరు హాజరుకావాలని కోరారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య, నాయకులు ముత్యాల రాజు, సెకండ్ ఏఎన్ఎం జిల్లా అధ్యక్షురాలు పాయం సరోజన ఉపాధ్యక్షురాలు సిలువేరు వజ్ర మట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నడుస్తున్న సెకండ్ ఏఎన్ఎం విషయంలో ప్రభుత్వాలు స్పందించకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. 16 సంవత్సరాలుగా గ్రామీణ పాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్మక్రమంలో సంఘం నాయకులు, సెకండ్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

**వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 29, ప్రభాత వార్త:** మండలకేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ భారత విద్యార్థి సంఘం(ఎస్ఎఫ్ఐ) అద్వర్యంలో తాహాశీల్దార్ కార్యలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసం దర్భంగా జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లా డుతూ పేద,మద్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్య చదువు విషయంలో ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు అని మండలంలో జూనియర్ కళశాల లేక వారు చదువులకి దూరం అవుతు న్నారు అని దూర ప్రాంతాలకి వెళ్ళి విద్యను అభ్యసించడం కష్టతరంగా మారింది అని మారుమూల గిరిజన ప్రాంతో ప్రభుత్వ కళాశాల ఏర్పాటులో ప్రభుత్వం విఫలంమైంది అన్నారు. ఇక్కడ ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేస్తే పేద, మద్యతరగతి కుటుంబాలకి చెందిన విద్యార్థులకి మేలు జరుగుతుంది అని ఆ దిశగా పాలకులు అలోచన చేయలన్నారు లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ అద్వర్యంలో దశలవారి విద్యార్థి ఉద్యమాలు చేపడతాం అన్నారు దాని విషయం లోనే ఈరోజు తాహాశీల్దార్ కార్యలయంలో వినతిపత్రం అందజేయడం జరిగింది అన్నారు



ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బట్టా స్వామి, టేకుల మల్లిఖార్జున్, గారాపు రాజు, మురళి, రాకేష్ తదితరులు పాల్గోన్నారు.

# మంగపేట నూతన ఎంపీఓగా మమత

**మంగపేట ఆగస్టు 29, ప్రభాతవార్త** మంగపేట మండలానికి నూతన మండల పంచాయితీ అధికారిగా ఎం.మమత మంగళ వారం భాధ్యతలు తీసుకున్నారు. మంగపేటలో పని చేస్తున్న పొదిల శ్రీనివాస్‌ను ములుగు జిల్లా వెంకటాపూర్‌కు మండల పంచాయితీ అధికారిగా బదిలీ అయ్యారు. ములుగు జిల్లా కలెక్టర్(పంచా యితీ వింగ్) గారి ఆదేశాల మేరకు మంగపేటకు



ములుగు జిల్లా వెంకటాపూర్ ఎంపీఓగా పని చేస్తున్న మమతను ఇంచార్జిగా బదిలీ చేయగా, మంగపేటకు చెందిన శ్రీనివాస్‌ను వెంకటాపూర్‌కు బదిలీ చేశారు.

# గుడుంబా అమ్మకాలు జరిపితే కఠినచర్యలు

**సిఐ బండారి కుమార్**

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు29, ప్రభాతవా ర్త: మండల పరిధిలోని బెస్తాగూడెంలో గుట్టుగా నిర్వహిస్తున్న గుడుంబా స్థావరాలపై మంగళవారంనాడు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో తయారీకి వాడే ఎడువేల లీటర్ల బెల్లం పానకం ,తయారీకివాడే సామాగ్రిని ద్వంసం చేయగా యాభైలీటర్ల గుడుంబా, వంద కేజీల పటిక, యాభై కేజీల పంచదారను స్వాదీనం చేసుకోని నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈసందర్భంగా సిఐ బండారి కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో గుడుంబా తయారు చేసిన అమ్మకాలు చేసిన, ఇతరులకి రవాణా చేసిన చట్టపరమైన



చర్యలు తీసుకుంటాం అన్నారు ఎవరైన దీనిని వృత్తిగా మార్చుకుంటే చర్యలు తప్పవని అసాంఘీక కార్యకలపాలకు పాల్పడితే సంహించేదిలేదని గ్రామాల్లో ఇంకా ఎక్కడైన గుడుంబా తయారుచేసిన, అమ్మకాలు చేసిన పోలీసులకు సమాచారం అందించాలని అటువంటివారిపై చర్యలు తీసుకుంటాం అన్నారు ఈదాడుల్లో అయనతోపాటు ఎస్సై కోప్పుల తిరుపతిరావు, సిఆర్పిఎఫ్ పోలీసులతోపాటు స్దానిక పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# అర్హులందరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

**ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి.**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపరి**

*గోవిందరావుపేట ప్రభాతవార్త:*

అర్హులందరూ ఓటరుగా నమోదుచేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, రానున్న ఎన్నికలలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం మండలంలోని లక్నవరం చెరువు పర్యాటక కేంద్రంలో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్‌లో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో, విద్యార్థులకు ఓటు ప్రాముఖ్యతను ఓటర్ నమోదును, ఓటుహక్కు సద్వినియెగంపై ప్రజలలో ఓటు హక్కుపై నిర్వహించి, ఓటరు అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎలక్షన్ ఆఫీసర్, కలెక్టర్ ఇలా త్రాపాఠి పాల్గోని సెల్ఫీ స్టాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...18సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకులు తమ ఓటు హక్కును తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని,



నమోదైన ప్రతి ఓటరు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రజలలో చేత్యన్యం కలిగించేందుకు ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరుకు ఓట్ ఫర్ షూర్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరికి ఓటర్ నమోదు పై అవగాహన ఉండాలని ఫామ్-ఆరు, ఫామ్-ఏడు, ఫామ్-ఎనిమిది, వీటన్నిటిని తెలుసుకోని ఉండాలన్నారు. ఫామ్-6 ద్వారా ఓటు నమోదు చేసే కార్యక్రమం ఉంటుందని, అదే విధంగా ఫామ్-7 ద్వారా చనిపోయిన, డూప్లికేట్, మై గ్రేటెడ్ ఓటర్స్‌ను తీసీవేయడానికి ఉపయోగిస్తాన్నారు. ఫామ్+8 ద్వారా ఎపిక్ కార్డులు మార్పులు చేర్పులు చేసుకోవచ్చున్నారు. పిడబ్ల్యూ ఓటర్స్ విషయంలో ఫామ్-8 క్రింద నమోదు చేసుకోవచ్చని వివరించారు. యువత వారి ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో, పాటు వారి తల్లిదండ్రులు కూడా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అందరితో ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కే. సత్యపాల్‌రెడ్డి, సీఈఓ ప్రసూనరాణి, డి డబ్ల్యూఓ ప్రేమలత, డిఎంఅండ్ హెచ్ ఓ అయ్యప్ప, డిసిఓ సర్ధార్ సింగ్, డిసిఎస్ఓ అరవింద్ రెడ్డి, సిపిఓ ప్రకాష్, డిఏఓ గౌస్ హైదర్, డిపి ఆర్ ఓ రఫిక్, కలెక్టరేట్ ఏ ప్రసాద్, తహసిల్ధార్లు ఎన్. విజయ భాస్కర్, స్థానిక తహసిల్దార్ అల్లం రాజ్ కుమార్, వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువతి, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులుపాల్గోన్నారు.



# ఫామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణంతో రైతాంగానికి మహర్ధశ

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*తొర్రూరు రూరల్, ఆగస్టు29, ప్రభాతవార్త*

ఫామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణంతో రాష్ట్రంలో ఫామాయిల్ సాగుచేసే రైతాంగానికి మహర్ధశ సంతరించుకోనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని పోలెపల్లి గ్రామంలో రూ.2కోట్లతో 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేసి హరిపిరాలలోని ఆయిల్‌ఫామ్ నర్సరీలో నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం డివిజన్‌లోని గోపాలగిరి, చల్లపాలెం, హరిపిరాల కూడలిలో 45ఏకరాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌ఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో రూ.200కోట్లతో నిర్మిస్తున్న ఫామాయిల్ ఫ్యాక్టరీకి ఆయిల్‌ఫెడ్ సంస్థ చైర్మన్, ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్‌లతో కలసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతుసంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అధిక దిగుబడి, లాభదాయక పంటగా ఫామాయిల్ సాగు విస్తరిస్తుందని, శ్రమ తక్కువ ఫలితం ఎక్కువగా ఉంటుందని, నర్సరీని, ఫ్యాక్టరీని నిర్మించుకోవడం ఈ ప్రాంత రైతులకు శుభప్రదమన్నారు. ఎస్సి,ఎస్టిలకు 100శాతం సబ్సిడి, ఇతరులకు 90శాతం సబ్సిడి ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో 7వేల



ఏకరాలలో ఫామాయిల్ మొక్కలు నాటినప్పటికీ 12వేల ఏకరాలకు సరిపడే మొక్కలు హరిపిరాల నర్సరీలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక ఏకరానికి 6టన్నుల వరకు బంట్స్ వస్తున్నాయని, 1టన్నుకు 14నుండి 16వేల వరకు పలుకు తుందని అన్నారు. రైతులను కంటికిరెప్పలా కాపాడుకుంటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, రైతుబంధుతో ప్రతి సంవత్సరానికి రూ.10వేల ఎదురుపెట్టుబడి సహాయం అందిస్తూ 75వేల కోట్లు ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. రైతుభీమా పథకంతో కుటుంబ పెద్దను కోల్పోయిన ప్రతి ఇంటికి రూ.5లక్షల భీమా వర్తింపచేయడం జరుగుతుందని, లక్షమేర పంటరుణమాఫి చేస్తూ మాట నిలుపుకున్నారని, సిఎం కేసీఆర్‌ను కాపాడుకుంటే రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి లాభం చేకూరుతుందని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ సంస్థ చైర్మన్ రామకృష్ణారెడ్డి, సురేందర్, ఎంపి పసునూరి దయాకర్, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, కలెక్టర్ శశాంక, డిహెచ్‌ఎస్‌వో సూర్యనారాయణ, డిఏవో ఛత్రునాయక్, ఎంపిపిలు చిన్నఅంజయ్య, రాజేశ్వరి, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ హరిప్రసాద్, దేవేందర్‌రెడ్డి, రామసహాయం కిషోర్‌రెడ్డి, పొనుగోటి సోమేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆయాశాఖల అదికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకంలో అనర్హులున్నారని గొడవ

**బిఆర్ఎస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య మాటల యుద్ధం**

**పాలకపార్టీ నాయకుల తీరుపై విమర్శలు**

*నర్సింహులపేట,ఆగష్టు 29, ప్రభాతవార్త*

ప్రభుత్వం ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్లను ఇవ్వడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకంలో గృహలక్ష్మి పథకం ఒక్కటి.కానీ మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో మాత్రం పాలకపార్టీ(బిఆర్ఎస్) నాయకులు తయారు చేసిన జాబితాను,బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు ఇందులో అనర్హులు



ఎక్కువమంది ఉన్నారని,అర్హులు లేరని ఇది జాబితా కాదని నిలిపివేయాలనే మాటలతో కూడిన గొడవ ముదిరి చివరకు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అంబేడ్కర్ విగ్రహం సాక్షిగా ఒకరినొకరు దూషించుకుంటుండంతో ఇరువర్గాల మధ్య మాటల యుద్ధంతో ఘర్షన వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు రంగప్రవేశం చేయడంతో ఇరు వర్గాలు చెల్లాచెదరయ్యారు.కానీ పాలక పార్టీకి చెందిన నాయకులే ఇలా గొడవలు పడ్తుంటే,నిరుపేదలైన ఇతర పార్టీల ప్రజలకు,అసలు ఏపార్టీకి సంబందం లేకుండా ఉన్న నిరుపేదలకు గృహలక్ష్మి పథకం ఇవ్వరా అనే చర్చ ప్రజల్లో నెలకొంది. ఏది ఏమైనా పాలకపార్టీకి చెందిన నాయకులే ఇలా గొడవలు చేస్తుండటంతో ప్రతిపక్ష పార్టీలకు బలాన్ని ఇచ్చినట్లు అవుతుందని బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



సెప్టెంబర్ 2న జరుగబోయే ముందస్తు జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు తమ సమస్యలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జీ పి.నారాయణ బాబు పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కంపనీలు, బ్యాంకుల ప్రతినిధులతో మంగళవారం వర్చ్యువల్ మీటింగ్‌లో మాట్లాడారు. కావున కక్షిదారులు రాజిమార్గాన్ని ఎంచుకొని కాలాన్ని వృధా చేసుకోకుండా సమస్యల్ని పరిష్కరించుకోవాలన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించబడిన కేసులు అంతిమ తీర్పులుగా ఉంటాయాన్నారు. వీటికి అప్పిల్ కూడా ఉండదన్నారు. ఇంతకముందు కోర్టు ఫీజు చెల్లించిన యెడల తిరిగి ఫీజులు పొందే అవకాశం ఉందన్నారు.

## దెబ్బతిన్న రహదారులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**-మరమ్మతులకు ప్రణాళికను అందించాలని అధికారులకు ఆదేశాలు**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మంగళవారం పర్యటించారు. కాళేశ్వరం వెళ్లే రహదారిని ఆనుకోని ఉన్న బీరసాగర్ గ్రామానికి వెళ్లే రహదారిని పరిశీలించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న బీరసాగర్ గ్రామానికి వెళ్లే రోడ్డు పాడైనందున రహదారి మరమ్మతుకు కావలసిన ప్రణాళికను అందించాలని ఆన్‌అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం మహదేవపూర్‌లోని టస్సర్ కాలనీలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన2షెడ్లను పరిశీలించి వారికి దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళశాలను సందర్శించి కంప్యూటర్ రూమ్‌లో ఒక ఏసీని ఏర్పాటు చేయాలని లేకుంటే కంప్యూటర్‌లు పాడై పోతాయని అన్నారు. డిగ్రీ కళవాలలో చదువుతున్న 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో చేర్చాలని స్థానిక తాసీల్దార్ లక్ష్మీరాజంను ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట జడ్పీటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, ఎంపిపి బన్సోద రాణిబాయి-రామారావు, ఎంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్, తాసీల్దార్ లక్ష్మీరాజం, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 15 ఏండ్లుగా తిష్టవేసిన డెంటిస్ట్!

**ఏనాడు పనిచేసింది లేదు**

*పరకాల, ఆగ్టు 29, ప్రభాతవార్త*

పరకాల సివిల్ ఆసుపత్రిలో దంత వైద్యుడు 15 ఏండ్లుగా తిష్టవేసి ఉన్నాడని ఏనాడు ఎవరికి చికిత్స అందించలేదని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ తెలిపారు. మంగళవారం సివిల్ ఆసుపత్రి సూపర్డెంట్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఆసుపత్రి సూపర్డెంట్‌ల దృష్టికి పలుమార్లు సమస్యను తీసుకెళ్లినప్పటికీ చర్యలు శూన్యమన్నారు. 15సంవత్సరాలుగా డెంటల్ చైర్ పనిచేయకుండా నిరూపయోగంగా ఉండిపోయిందన్నారు. ఇప్పటికీ దంత చికిత్సలు జరగడం లేదన్నారు. తిష్టవేసిన ఆ డెంటిస్టును ఇక్కడి నుంచి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. 15 ఏండ్లుగా జీతాన్ని రికవరీ చేయాలని, దీనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మంత్రి దృష్టికి తీసుకెళ్లి తదనంతరం ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, శివ, బన్నీ, మహేష్‌లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హామీలు వెంటనే అమలు చేయాలి

**- మండల కార్యాలయాల్లో వినతులు అర్పించిన టిడిపి శ్రేణులు**

**- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మోసం చేసిన బిఆరెస్ ప్రభుత్వం**

**- టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్**



**వరంగల్ ఆగష్టు 29 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బిఆరెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నీరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్ అన్నారు. జాతీయ పార్టీ ఆదేశాల మేరకు ప్రతీ మండల కేంద్రంలో పిర్యాదులు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా మంగళవారం వరంగల్ తూర్పు ఖిలా వరంగల్ మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా చిలువేరు రవిందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సాధారణ ఎన్నికల్లో వివిధ సందర్భాల్లో రైతులకు, నిరుద్యోగులకు, మహిళలకు, మైనారిటిలకు, గిరిజనులకు, దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. ఇండ్లు లేని పేదలకు డబల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టిస్తామన్న హామీని విస్మరించారు. 22 లక్షలకు పైగా ఇండ్లు లేని పేదలు ఉంటే, దాదాపు 3 లక్షల డబుల్ బెడరూం ఇండ్లను నిర్మిస్తామని చెప్పి,కొన్నింటిని నిర్మాణం చేసి పంపిణీ చేమకుండా వదిలేశారని అన్నారు. ఖాళీస్థలం ఉన్న ప్రతి ఒక్కరికి 5 లక్షల నుండి 6 లక్షల వరకు ఇస్తామని గృహలక్ష్మి పేరుతో 3లక్షల రూపాయలు ఇస్తామని దరఖాస్తులకు 3 రోజులు సమయం కేటాయించి ప్రజలను మోసంచేస్తున్నారని అన్నారు. దళితులకు పట్టాలు, నిరుద్యోగ భృతి ఇలా ప్రజలకు ఇచ్చిన హామీ అమల చేయడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బజ్జురి వీరేశం, కత్తి చందర్, శిరబోయిన రాజు, కాంద్రాతి రాజు, కాసుల సురేష్, అచ్చా లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యలయంలో ఘనంగా రాక్షాబంధన్ వేడుకలు

**- రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపిన మహిళలు**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**



**వరంగల్ ఆగష్టు 29 ప్రభాతవార్త** వరంగల్ తూర్పు శివనగర్‌లోని బిజెపి కార్యాలయంలో స్వాహాలంబి బారత్ అభియాన్ వేడులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా బిజెపి స్థానిక మహిళలు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించి కుసుమ సతీష్ బాబుతో పాటు కార్యకర్తలకు నాయకులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీరు నాకు రక్షా నేను మీకు రక్షా మనం అందరం దేశానికి రక్షలా కొనసాగాలని భారతదేశంలో ప్రజలంతా సోదరా సోదరి భావంతో కలిసి మెలిసి జీవిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు స్వేచ్ఛ లేకుండా పోయిందని గడీల పాలనలో వారి స్వేచ్ఛ బంధీ అయ్యిందనీ అన్నారు. కుటుంబ పాలన కొనసాగినన్ని రోజులు మహిళలకు కాకుండా వైద్య విధ్య ఉద్యోగ యువత అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం జరగదని అన్నారు. తెలంగాణలోని మేధావులు కువులు కళాకారులు సామాజిక వేత్తలు యువకులు కెసిఆర్ పాలనపై మలిదశ ఉధ్యమం చేయాల్సి న సమయం ఆసన్నం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎరుకల రఘునా రెడ్డి, కనుకుంట్ల రంజిత్, జిల్లా అధికార ప్రతినిధి పోలెపాక మార్టిన్ లూధర్, టేకుమట్ల రేణుక, బండి సుజాత, తాల్ల సావిత్రి, మార్త ఉషా, మంద్రాతి వెంకటేశ్వర్లు, భైరి శ్యాం సుంధర్, ఆడెపు వెంకటేశ్, భైరి నాగరాజు, ఓం ప్రకాశ్ కొలారియా, మాచర్ల రవిందర్, భైరి మురళీకృష్ణ, మల్లి ఖార్జున్, శరత్, జన్ను సుభ్రమణ్యం, పొనుగోటి జక్కన్న, ఒంటెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఫలాలు అన్ని వర్గాలకు అందజేయడమే కేసీఆర్ లక్ష్యం

**- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**సంగెం, ఆగస్ట్ 29, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఫలాలు అన్ని వర్గాలకు అందజేయడమే కేసీఆర్ లక్ష్యయమని పర్కాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు రూ. 4 వేల పెన్షన్ పెంచిన సందర్భంగా సంగెం గీసుగొండ, మండలాల పరిధిలో గల దివ్యాంగులకు మంగళవారం ఎస్ఎస్ గార్డెన్‌లో పెన్షన్ కార్డ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ గత ఉమ్మడి రాష్ట్ర పాలనలో ప్రజల జీవన సంక్షేమ పథకాలపై దృష్టి సారించలేని దద్దమ్మలు ఇపుడు రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన, సంక్షేమ పథకాలపై దుష్ప్రచారం చేయడం వారి నికృష్టబుద్ధికి నిదర్శనమని, రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, ప్రతిపక్షాలను పాతరపెట్టే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయని కాంగ్రెస్ బీజేపి నాయకులపై నిప్పులు చెరిగారు. వారు గ్రామాల్లోకి వస్తే నిలదీసి తరిమికొట్టాలన్నారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ ఫలాలు పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి అందిస్తున్నాడని, కేసీఆర్ యొక్క ఋుణం తీర్చుకునే భాద్యత ప్రతి కుటుంబానికి ఉందని కేసీఆర్ మనసున్న మహారాజని దేశంలో ఎక్కడాలేని కని వినీ ఎరగని పథకాలు అమలు చేస్తు బడుగు బలహీన వర్గాలను ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్‌యే అని కొనియాడారు. పెంచిన రూ. 4వేలతో చూడడమే కేసీఆర్ లక్ష్యయమని అన్నారు. టెక్స్‌టైల్ పార్క్‌లోని కైటెక్స్ కంపెనీలో వికలాంగులకు 50% ఉద్యోగాలు కల్పిస్తానని రూ.17,500 జీతంతో వారు ఉద్యోగంలో చేరుతారని తెలిపారు. నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు మంజూరయ్యామని ఇందులో మొదటి ప్రాధాన్యత వికలాంగులకు కల్పిస్తానన్నారు. నేను గెలుపు కోసం మాట్లాడడం లేదని నిరుపేదల జీవన మనుగడ కోసమే సేవ చేస్తాని అన్నారు. వికలాంగులకు వారం రోజుల్లో బస్‌పాస్‌లు ఇప్పిస్తానని తెలిపారు. సంగెం, గీసుగొండ మండలాల దివ్యాంగులకు రూ. 2కోట్ల 96లక్షల 44 వేల విలువైన పెన్షన్ కార్డులను పంపిణీ చేశారు డిసెంబర్ నెలలో మిగిలి ఉన్న గ్రామాల్లో పూర్తి సీసీ రోడ్లు వేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో లక్ష మెజార్టీతో నన్ను గెలిపించాలని మీకు ఎల్ల వేళలా ఋుణ పడి ఉంటానని వేడుకున్నారు. అనంతరం గీసుగొండ మండలంలోని రాంపూర్ కొనాయిమాకుల గ్రామాల్లో పంటనష్టం జరిగిన 1477 రైతులకు రూ. కోటి 95 లక్షల, 30 వేల 750 విలువైన నష్టపరిహారం చెక్కులను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డీఆర్‌డీఏ పీడీ మట్టపల్లి సంపత్ రావు, సంగెం ఎంపీపీ కందకట్ల కళావతి, జడ్పీటీసీలు గూడ సుదర్శన్‌రెడినడ, పోలీస్ ధర్మారావు సంగెం మండల రైతు కన్వీనర్ కే. నరహరి, సంగెం మండలనాయకులు డోలి చిన్ని, వీరగోని రాజ్‌కుమార్, రడం భరత్ కుమార్, ఎంపీడీఓలు అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మహిళ నాయకురాళ్లు కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండరమేష్‌కు

# రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 29 ప్రభాతవార్త :** కేయూ వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్‌కు బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి శ్రీదేవి వీసీ ఆచార్య రమేష్‌కు రాఖీ కట్టగా అనూష, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం వైస్‌చాన్సలర్ ఆచార్య రమేష్ వారిని అభినందించారు.




# పవర్ ప్రజెంటేషన్ శిక్షణకు వెళ్లిన జవహర్



**ములుగు, ఆగస్టు 29, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో జరిగిన పవర్ ప్రసింటేషన్ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి ములుగు నియోజకవర్గానికి హాజరైనట్లు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గత తొమి మ్మిదేళ్లుగా చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను బిజెపి బుక్‌లెట్‌లు, కరపత్రాల రూపొ ంలో పొందుపరించిందని అన్నారు. కేంద్రంపై బిఆర్ఎస్ ప్రభుత్వం చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు ఇవి దోహదపడుతాయని, జిల్లా కేంద్రరంలో మేధావులు, పత్రికా విలేకరులు, మీడియ ప్రతినిధులు, పార్టీ ముఖ్యుల సమక్షంలో లాంఛనంగా ఈ బుక్‌లెట్‌లను, కరపత్రాలను ఆవిష్కరించాలని ఆయన తెలిపారు. కేం ద్ర ప్రభుత్వాలను గడప గడపకు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని జవహర్ లాల్ పిలుపునిచ్చారు.

# కుక్కలదాడిలో గోర్రెపిల్లలు మృతి

**వెంకటాపురం(నూగూరు),ఆగస్టు29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోల్లగూడెం గ్రామానికి చెందిన జాగర యాదయ్య అనే రైతుకి చెందిన తోమ్మిది గోర్రె పిల్లలపై కుక్కలు దాడి చేయడంతో మృతి చెందిన సంఘటన మంగళవారం నాడు చోటుచెసుకుంది.వివరాల్లోకి వెళితే రోజువారి పనుల్లో భాగంగానే గోర్రె పిల్లలను తన ఇంటి వద్ద ఏర్పాటు చేసుకున్న షెడ్డులో వాటిని ఉంచి గోర్రెల మందను మేతకు తీసుకువెళ్ళాడు రైతు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఎక్కుం మొత్తంలో కుక్కలు ఆషెడ్డులోకి ప్రవేశించి దాడి చేసి వాటిని తినడంతో అవి అక్కడిక్కడే మరణించాయి మెత్తం గోర్రె పిల్లలు నాలుగు నెలల వయస్సు కలిగినవి కావడంతో వాటి నుంచి తప్పించులేక పోయాయి అని స్దానికులు తెలిపారు ఒకేసారి గోర్రె పిల్లలు అన్ని మరణించడంతో ఆరైతు అవేదన చెందాడు పంచాయతీ పరిధిలో కుక్కల బెడద అధికంగా ఉందని వాని నిర్మూలించాలని ఎన్నిసార్లు పంచాయతీ వారికి చెప్పిన పట్టించుకోలేదు అని వాపోయాడు పాఠశాలకి విద్యార్ధులు వెళ్ళాలి అన్నా వీధికుక్కలతో భయంగా ఉంటుంది అని ఇప్పటికే చాలసార్లు చిన్నారుల మీద,పశువుల మీద కుక్కలు దాడి చేయడం రోజు పరిపాటిగా మారింది అని ఇప్పటికైన అధికారులు స్పందించి వాటిని అరికట్టాడానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# చారిత్రాత్మక మెట్లబావి పునరుద్ధరణకు చర్యలు

**- మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్, ప్రావీణ్య, కమీషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలన**



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** చారిత్రాత్మక మెట్లబావి పునరుద్ధరణకు చర్యలు చేపట్టనున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్యలు తెలిపారు. మంగళవారం బల్దియా పరిధి 34వ డివిజన్ శివనగర్‌లోని కాకతీయుల చరిత్ర నేపథ్యం గల మెట్లబావిని మేయర్, కలెక్టర్ బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషాలు హైదరాబాద్‌కు చెందిన టెక్నికల్ ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెట్లబావి పునరుద్ధరణకు చర్యలు చేపట్టుటకు గాను హైదరాబాద్ నుండి వచ్చిన సాంకేతిక బృంద సభ్యులతో కలిసి మెట్ల బావి ప్రాంతంలో కలియతిరిగి సాంకేతికతతో, సాంప్రదాయకమైన పద్ధతిలో చేపట్టాల్సి న నవీకరణ చర్యలపై ఈ సందర్భంగా వారు చర్చించారు. సాంకేతిక బృందం సూచనలు పరిగణలోకి తీసుకొని పునరుద్ధరణకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వారు అధికారులను ఆదేశించారు. ముందుగా మెట్లబావిలో డీ- సిల్టింగ్, అభివృద్ధి ప్రక్రియను వెంటనే చేపట్టాలని మేయర్, కలెక్టర్‌లు అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, టెక్నికల్ టీమ్ సభ్యులు కల్పన రమేష్, వెంకటేష్, వాత్సల్య, ఈఈ శ్రీనివాస్, డీఈ రవికిరణ్, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఏఈ హబీబ్ పాల్గొన్నారు.



జనగామ వార్త

# సమస్యల సాగదీతపై కౌన్సిల్ సర్వసభ్య సమావేశం

*జనగామ, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

జనగామ మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలపై ఆయావార్డులలోని కౌన్సిలర్లు వివరించారు. మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ పోకల జమున అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ హరిశ్చంద్ర గుప్తా మాట్లాడుతూ ఆడిట్ విషయంలో అక్రమాలు జరిగాయని, వెంటనే ఆడిట్ చేయించాలని, అదేవిధంగా కౌన్సిలర్లకు ఆడిట్ రిపోర్టు ఎందుకు ఇవ్వలేదన్నారు. వార్డులలో దోమలమందు స్ప్రేచేయాలని, మురికి కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్ వేయాలన్నారు. హైదరాబాద్ రోడ్డుకు కట్టిన డ్రైన్ సరైన పద్ధతిలో లేకపోవడం వల్ల నాళాల నీళ్లు సరిగా పోవడం లేదని వెంటనే వాటిని సరిచేయాలని కోరారు. కౌన్సిలర్లు సుమలత, అరుణ మాట్లాడుతూ వార్డులలో కుక్కలు, కోతుల బెడద బాగా ఉందని, ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. బండపద్మ మాట్లాడుతూ తన వార్డుపరిధిలోని కృష్ణ కళామందిర్ పక్కకు బంజరు దొడ్డి ఉండేదని వాటని ఆక్రమించి రేకుల షెడ్డు



వేశారని, గతంలో ఈస్థలంలో మున్సిపల్ అధికారులు షటర్లు వేయాలని నిర్ణయం తీసుకున్నారని వెంటనే అధికారులు పట్టించుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలానికి ఏవిధంగా మోటివేషన్ చేశారని ప్రశ్నించారు. ఈవిషయమై చైర్మన్ మాట్లాడుతూ బంజరదొడ్డి విషయం పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కౌన్సిలర్ రాంచందర్ మాట్లాడుతు కరెంటు డిపార్ట్‌మెంట్ వారు చెట్లు కొట్టినప్పుడు కౌన్సిల్ దృష్టికి తీసుకవస్తే వెంటనే లిఫ్ట్ చేస్తామని అలాకాకుండా కొట్టిన వాటిని లిఫ్ట్‌చేయకపోడంతో ప్రజలకు అసౌకర్యం కలుగుతుందన్నారు. కౌన్సిలర్ పాండు మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి వివిధ డిపార్ట్‌మెంట్ల అధికారులు రావడం లేదని, దీనివలన వాటికి సంబంధించిన సమస్యలు పరిష్కారం కావడం లేదని, కౌన్సిల్ సమావేశానికి రాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. నెల్లుట్ల వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసే సౌకర్యాలకోసం నిధులు జనగామ మున్సిపాలిటీకి కాకుండా కలెక్టర్ ఫండ్ నుంచి నిధులు ఖర్చు చేయించాలని కోరారు. ప్రేమలతారెడ్డి మాట్లాడుతూ టీపీవో సెక్షన్‌లో సమస్యలపై అధికారుల దృష్టికి లెటర్ ద్వారా ఇచ్చినా కూడా సమాధానం చెప్పడం లేదని ఎన్నిసార్లు అడిగినా కూడా సమాధానాలు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. గుర్రం భారతి, కమలమ్మ, వంగాల కళ్యాణిఆయా వార్డులలో అభివృద్ధి పనులుజరగడ లేదని వెంటనే పనులుజరిగేలా చూడాలని కోరారు. మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ మహిపాల్, మేనేజర్‌రాములు, సానిటరి ఇన్‌స్పెక్టర్ మధు, టీపీవో వేణుగోపాల్, విద్యుత్ అధికారి ఏఈ శంకర్ పాల్గొన్నారు.

## 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

*జనగామ టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త:*



జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా జనగామలోని మినీ స్టేడియంలో మంగళవారం క్రీడాకారులతో క్రీడలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా యువతీ యువకులతో ఓటరు అవగాహన కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ ఓటునమోదుపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతీ యువతీ యువకుడు అందరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. దీనికి సంబంధించి ఫార్మ్6 అన్ని కాలేజీలలో అందరు బూత్‌లెవల్ అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని తెలియచేశారు. అదేవిధంగా ఇదివరకు ఓటరుగా నమోదు చేసుకున్న వారు ఓటరులిస్టులో వారి పేరు ఉన్నదా అనే విషయం పరిశీలించుకోవాలని తెలిపారు. ఈసందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే కాలేజీ పెంబర్తిలో కూడా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి గోపాల్‌రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రవీందర్, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి కృష్ణప్రియ, డిప్యూటీ తహసీల్దార్ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నెగ్గిన వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం

*బచ్చన్నపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్‌చైర్మన్ బేజాడి సిద్దులుపై డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. ఈ అవిశ్వాస పరీక్షలకు మండలకేంద్రంలోని పీఏసీఎస్ భవనంలో మంగళవారం జిల్లా సహకార అధికారి ఏళ్ల రాజేందర్‌రెడ్డి హాజరయ్యారు. పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల జూలై 31న డైరెక్టర్లు వైస్‌చైర్మన్ సిద్దులు సంఘ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని అవిశ్వాసాన్ని ప్రకటిస్తు వినతిపత్రాన్ని జిల్లాసంఘం కార్యాలయంలో అందచేశారన్నారు. అప్పటి నుంచి గడువు ఇచ్చి ఈరోజు బల నిరూపణ ప్రదర్శన సమావేశం నిర్వహించగా వైస్‌చైర్మన్ వద్దు అంటు 13మంది డైరెక్టర్లకు గాను ఒకరు హాజరు కాకపోగా 11మంది డైరెక్టర్లు వ్యతిరేకంగా చేతులు ఎత్తారని అన్నారు. దీంతో అవిశ్వాసం నెగ్గినట్లు ప్రకటించామన్నారు. ఈ తేదీ మొదలుకొని అరవై రోజుల్లో నూతన వైస్‌చైర్మన్‌ను ఎన్నుకోవాలని డైరెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టార్ శంకర్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, బాలస్వామి, డైరెక్టర్లు మద్దికుంట రాద, ఇండ్ల రాములు, కానుగంటి బాలచందర్, వేముల లక్ష్మణ్, యాదమ్మ, దాసారం శ్రీనివాస్, గడిపె ప్రభాకర్, రాములు, నర్సి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

*జనగామ టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త:*



హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జనగామలో జిల్లా యువజన, క్రీడా అధికారి గోపాలరావు ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు క్రీడలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. అనంతరం అథ్లెటిక్స్, బాక్సింగ్ క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, డీపీఈవో కృష్ణప్రియ, జిల్లా వ్యవసాయాధికారి వినోద్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు మనోజ్‌కుమార్, రమాదేవి, మాధవి, కిషన్, సాంబయ్య, రంజిత్, రాజు పాల్గొన్నారు.

## పాములూరులో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు పనులు ప్రారంభం

*స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పామునూరు గ్రామంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను రాష్ట్ర దళిత నాయకులు కలకోల యాదగిరి మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించి దళితుల బతుకులను మార్చిన దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని అన్నారు. ఆ మహానుభావుడి విగ్రహ ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కలకోల రమేష్, గ్రామ ప్రముఖులు కలకోల యాదగిరి, శివరాజు, దాస్, శివకుమార్, నరహరి, మారపాక వెంకటస్వామి, శ్రీనివాస్, అనిల్‌కుమార్, బల్లె కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.



## రాజరాజేశ్వరి అమ్మవారికి పదివేల గాజులతో ప్రత్యేక అలంకరణ


*జనగామ కల్చరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:*



జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక గుండ్లగడ్డ ఉమామహేశ్వర గుడిలో శ్రావణమాసం సందర్భంగా మంగళవారం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి పదివేల గాజులతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. ఈసందర్భంగా మహిళా భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమ, పూలు, గాజులతో అమ్మవారిని అలంకరించారు. అనంతరం అమ్మవారికి ధూపం, దీపం, నైవేద్యం సమర్పించి పారాయణం పటించి పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు రాజేష్ భార్గవ, దేవాలయ కార్యవర్గ సభ్యులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వోను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏల సోమసుందర్

*దేవరుప్పుల, ఆగస్టు 29, ప్రభాతవార్త:*



నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసినట్లు బీఆర్‌ఎస్ మండల ముఖ్యనాయకులు ఏల సోమసుందర్ తెలిపారు. దేవరుప్పుల మండలకేంద్రానికి ఇటీవల బదిలీపై వచ్చి పదవి బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో హుస్సేన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుని పరిష్కరించేలా కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి, బీఆర్‌ఎస్ మండల ముఖ్యనాయకులు ఏల సోమసుందర్, మన్‌పహాడ్ సర్పంచ్ వర్రె మధు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం

## -వరంగల్ పార్లమెంట్ అబ్జర్వర్ రవీంద్ర ఉత్తమ్‌రావు దళ్వి



*స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:* రానున్న రోజులలో రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని వరంగల్ పార్లమెంటరీ అబ్జర్వర్ రవీంద్ర ఉత్తమ్‌రావు దళ్వి అన్నారు. మంగళవారం స్థానిక ఈఆర్ఎల్ గార్డెన్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహించగా సమావేశానికి ముఖ్య అతిథిగా దళ్వి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ బీజేపీ పార్టీతో జతకడుతుందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ప్రకారం ఓటుహక్కును బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని మండిపడ్డారు. భారత్‌జోడో యాత్ర చేపట్టిన రాహుల్‌గాంధీ భారతదేశ సమైక్యత చాటారన్నారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీనాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందన్నారు. ఇందిర మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో నలభైమంది అవినీతిప రులు ఉన్నారని కేసీఆర్ ఒక ప్రకటనలో తెలిపారని పేర్కొన్నారు. అదేవిధంగా దళితులు అధికంగా ఉన్న నియోజవర్గంలో మాదిగలకు టికెట్ ఇవ్వకుండా బైండ్ల కులస్తునికి టికెట్ ఇవ్వడం సిగ్గుచేటన్నారు. కడియం గతంలో మంత్రిగా చేసిన సమయంలో ఒక డిగ్రీకాలేజీ తేలేదని, ఇప్పుడు అభివృద్ధి చేస్తానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ ద్వారా కేసీఆర్‌కు వణుకు పుడుతుందన్నారు. మద్యం స్కాంలో ఇరుక్కున్న ఎమ్మెల్సీ కవిత మహిళ డిక్లరేషన్ గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, మాజీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, సింగపురంఇందిర, రవళి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేంద్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్‌రెడ్డి, మండల అధ్యక్షులు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి, ఐలపాక శ్రీనివ్, మారపాక వసంత్ పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహాన్ని వెంటనే నెలకొల్పాలి



*పాలకుర్తి, ఆగస్టు 29, ప్రభాతవార్త:* తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ విగ్రహాన్ని వెంటనే నెలకొల్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో పాలకుర్తి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర చారికి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరీకరణ పనుల పేరుతో చౌరస్తాలో ఉన్న ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని తొలగించి పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచారని అనాననరు. సెప్టెంబరు నెలలో ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని రాజీవ్ చౌరస్తాలో ఐలమ్మ విగ్రహం రాజకీయ నాయకులు, అధికారులు పునః ప్రతిష్ట చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, రాములమ్మ, మాసంపల్లి నాగయ్య, ముస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, పనికర రాజు, కాకర్ల బాబు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల్లో తనిఖీలు చేసిన ఎక్సైజ్ అధికారులు

*దేవరుప్పుల, ఆగస్టు 29, ప్రభాతవార్త:* దేవరుప్పుల మండలంలోని మద్యంషాపులను పాలకుర్తి ఎక్సైజ్ ఎస్ఐ పద్మ మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం దుకాణాల్లో ఎలాంటి మద్యం ప్రియులకు ఎలాంటి కల్తీ మద్యం జరగకుండా, కల్తీ మద్యం వల్ల హానికలగకుండా నెలవారి తనిఖీలలో భాగంగా ఈరోజు దేవరుప్పులలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీల్లో సిబ్బంది నరేష్, పాషా, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## పాతబస్టాండ్‌లో నిర్మాణాలు చేపట్టవద్దు

*జఫర్‌గడ్, ఆగస్టు 29, ప్రభాతవార్త:*



జఫర్‌గడ్ మండలకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో గల పాతబస్టాండ్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాతబస్టాండ్ గతంలో దగ్గర ఉన్న స్థలం కొంత వ్యక్తులు బస్టాండ్ స్థలాన్ని ఆక్రమించుకుందామని చూస్తున్నారని, గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతి ఇవ్వద్దని అన్నారు. అక్కడే ఉన్న స్థలాన్ని బస్టాండ్ నిర్మించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జ్యోతి, రజిత, యాకయ్య, సభ్యులుసారంగపాణి, సుధాకర్, గ్రామస్తులు, పవన్‌కుమార్, లింగం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## టెట్ ఉచిత స్టడీమెటీరియల్ పంపిణీ

*కొడకండ్ల, ఆగస్టు 29, ప్రభాతవార్త:*



మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం టెట్ ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సమాజంలో విద్య, వైద్యం ఎంతో ముఖ్యమని, విద్య, వైద్యం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి గత 30సంవత్సరాలుగా మండల సహా చుట్టుపక్కల గ్రామాలలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఫౌండేసన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల పునర్నిర్మాణాలతోపాటు పలు సేవా కార్యక్రమాలు, చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు టెట్ ఉచిత స్టడీ మెటీరియల్‌ను అందచేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమనర్సయ్య, పట్టణ అధ్యక్షుడు మసూరం రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి అంజయ్య, మండల బీసీసెల్ అధ్యక్షులు వలబోజు రమేష్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు ధర్మారపు బిక్షపతి, మైనార్టీసెల్ అధ్యక్షుడు కలీమ్, డైరెక్టర్ శ్రీను, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## ఏబీవీపీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*పాలకుర్తి, ఆగస్టు 29, ప్రభాతవార్త:*



పెండింగ్‌లో ఉన్న రూ.53వందల కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ విద్యాసంస్థల్లో బోధన బోధనేతర సిబ్బందిని వెంటనే నియమించాలనే డిమాండ్‌లతో ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం మద్యం టెండర్ల నిర్వహణ మీద ఉన్న శ్రద్ధ టీఎస్పీఎస్సీ పరీక్షల నిర్వహణమీద లేదని అందుకే ప్రతీ పేపర్ లీక్ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు హర్షవర్ధన్, రాజ్‌కుమార్, దేవేందర్, అరుణ్, భాను, కౌశిక్, శ్రీనివాస్, భరత్, శ్రావణ్‌కుమార్, జస్వంత్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## వంగాల పల్లి పాఠశాలకు నిత్యావసర వస్తువుల బహూకరణ

*చిల్పూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:* చిల్పూర్ మండలంలోని వంగాలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ పొలిమేర జయరావు సుమారు రూ.20వేల విలువైన కుర్చీలు, ఒక ఫ్యాన్, టేబుల్, బీరువా, పుస్తకాలు మొదలైన వస్తువులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్‌సుందర్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరూరి ప్రణీత, ప్రదీప్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ తమ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు అవసరమైన వస్తువులు అందచేసినందుకు గ్రామం తరుపున కృతజ్ఞతలు తెలియచేశారు. ఇంకా ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు సామాజిక కార్యక్రమాలను చేయాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆమంచి రవి, సామాజిక సేవకుడు చిట్యాల దయాకర్, బీఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షుడు ఆరూరి రవించదర్, అంగన్‌వాడీ టీచర్ అర్కాల భాగ్యలక్ష్మి, మున్నూరు కాపుసంఘం అధ్యక్షులు అర్కాల ఎల్లయ్య, నాగేష్, ఈజీఎస్ మేట్ చిట్యాల సుధాకర్, రాకేష్, అరుణ, చింతరాణి, మొండయ్య, నర్సమ్మ, పాశం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఇతర గ్రామాలకు ఆదర్శంగా గొర్లవీడు గ్రామం.!

## - భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి రూరల్, ఆగష్టు 29, ప్రభాతవార్త: ఇతర గ్రామాలకు ఆదర్శంగా గొర్లవీడు గ్రామం నిలవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గ్రామానికి కావాల్సినన్నీ నిధులు మంజూరు చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రోడ్లు,డ్రైనేజీలతో పాటు ఇతర మౌళిక సదుపాయాలన్ని కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గొర్లవీడు అభివృద్ధి చెందుతున్న గ్రామాల్లో మొదటి వరుసలో నిలుస్తుందనడానికి అనుమానమే లేదని పేర్కొన్నారు. గ్రామస్థులంతా ఐక్యంగా ఉండాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు, చేస్తున్న అభివృద్ధిని చూసి ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల కార్పోరేషన్ ఛైర్మన్ వాసుదేవారెడ్డి, జిల్లా పరిషత్ వైస్ ఛైర్ పర్సన్ కళ్లెపు శోభ, రఘుపతిరావు, ఎంపీపీ మందల లావణ్య, విద్యాసాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గౌరవ వేతనం పెంచటం పట్ల హర్షం

భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని దూప దీప నైవేద్య అర్చకుల వేతనంను సీఎం కేసిఆర్ పెంచటం పట్ల ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నె సాంబయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర సీఎం అర్చకుల గౌరవ వేతనం 6 వేల నుండి 10 వేలకు పెంచటం పట్ల ధన్యవాదములు తెలిపారు. పలు దేవాలయాల్లో దూప దీప నైవేద్యాలు పెట్టడం కోసం అర్చకులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలను అర్థం చేసుకున్న సీఎం కేసిఆర్ గౌరవ వేతనం పెంచటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## నాయకుల ఆరోపణల పట్ల ఖండన

అంబేద్కర్‌సెంటర్, ఆగస్టు29, ప్రభాతవార్త

ప్రశ్నించే గొంతులపైన ప్రజాసంఘాలపై బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేయటం పట్ల తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య, రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ కర్ణాటకపు సమ్మయ్య, తెలంగాణ జనసమితి జిల్లా కన్వీనర్ రత్నం కిరణ్, ఉత్తర తెలంగాణ రాష్ట్ర సమితి జిల్లా కన్వీనర్ దేవేందర్ తీవ్రంగా ఖండించారు. పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజా సంఘాలపై బురద జల్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అవినీతి అక్రమాలకు పాల్పడటమే కాకుండా ప్రజా సంఘాల నాయకులపై అనవసరపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు అక్కల బాపు, చంద్రగిరి శంకర్, లక్ష్మణ్, మల్లేష్, దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, నామాల శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు వేజ్‌బోర్డు ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

కోల్‌బెల్ట్, ఆగస్టు29, ప్రభాతవార్త

11వ వేజ్‌బోర్డు ఏరియర్స్‌ను కార్మికులకు ఏరియర్స్ తక్షణమే చెల్లించాలని బిఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు వేజ్‌బోర్డు ఏరియర్స్ చెల్లించాలని, లాభాల వాటను తక్షణమే చెల్లించాలని కోరుతూ భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద బీఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టిన అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ 11వ వేజ్‌బోర్డు ఒప్పందం జరిగి నాలుగు మాసాలు గడవగా కోలిండియా యాజమాన్యం ఏరియర్స్ చెల్లించాలని ఆదేశాలు జారీ చేసినా నేటి వరకు సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేయటం లేదని ఆరోపించారు. సింగరేణి సంస్థను కాపాడుకోవటం కోసం కార్మికులు ఎంతో శ్రమకు ఓర్చి లాభాల బాటలో తీసుకువస్తుండగా యాజమాన్యం మాత్రం కార్మికులకు సంబందించిన ఏరియర్స్‌ను చెల్లించటంలో జాప్యం చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనుండగా 15 రోజుల ముందు ఏరియర్స్‌ను విడుదల చేసి కార్మికుల ఓట్లను దండుకోవాలని సీఎం కేసిఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాల్లో 35 శాతం కార్మికులకు వాటాను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలబోయిన సుజేందర్, పాండ్రాల మల్లేష్, రేణికుంట్ల మల్లేష్, రాసకట్ల నరసింహారావు, తాండ్ర మొగిలి, కటారి శంకర్, రంగనాయలకుల జనార్ధన్, మల్లేష్, అన్నం శ్రీనివాస్, రాసకట్ల సాగర్, ఎండియూసుఫ్, లక్ష్మణ్, దామోదర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## ఓసీపీ 2లో సింగరేణి బొగ్గు ఉత్పత్తి చేయాలి

కోల్‌బెల్ట్, ఆగస్టు29, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02 ఉపరితల గని నుండి సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి జరపాలని ఈపీ ఆపరేటర్లు మంగళవారం సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. కేటికే ఓసీపీ 02లో గత కొంత కాలంగా లాభాలతో నడుస్తుండగా , అకారణంగా ప్రవేట్ సంస్థకు బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను అప్పగించటం కోసం యాజమాన్యం ప్రయత్నిస్తున్నదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కేటికే ఓసీపీ 02లో పనిచేస్తున్న యంత్ర పరికరాలను ఇతర గనులకు పంపించటంతో పాటు కార్మికులను సైతం బదిలీ చేయాలని సంస్థ భావిస్తుందని అన్నారు. కేటికె 02వ గనిలోని 3వ సీంలోని బొగ్గును సింగరేణి పరికరాలతో ఆపరేటర్ల సహాయంతో బొగ్గును వెలికితీసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఈపీ ఆపరేటర్స్ బడితెల సమ్మయ్య, సజ్జనపు స్వామి, కుసుమ సుధాకర్, తోటపల్లి వైకుంఠం, మండల శ్రీనివాస్, ఏరుకొండ సంపత్‌కుమార్, మేరుగు రమేష్, రామక్రిష్ణ, భాస్కరాచారి, సురేందర్, శ్రీపతి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి మహాధర్నా

జఫర్‌గడ్, ఆగష్టు 29, ప్రభాతవార్త:



జఫర్‌గడ్ ఉపాధ్యాయులు విద్యారంగ సమస్యల పరిష్కారానికి మూడవ దశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా సెప్టెంబరు 1వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాకు ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు కె.రాజు, సురేష్‌కుమార్, వేణు, సుధాకర్, భానుప్రకాష్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, ఉపాధ్యాయులు, ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని లేకపోతే ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు. యుఎస్‌పీసీ నాయకులు సలావుద్దీన్, శ్రీనివాస్, బాలాజీ ఉమారాణి పాల్గొన్నారు.

## సభకు బయలుదేరిన మల్కాపూర్ రెడ్డిసంఘం సభ్యులు

చిల్పూర్, ఆగష్టు 29, ప్రభాతవార్త:



చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామం నుంచి జనగామ జిల్లాలో జరిగే రెడ్డిసంఘం సభకు అధిక సంఖ్యలో వెళ్లి ప్రభుత్వం రెడ్డిసంఘం సభ్యులను ఆదుకోవాలని, నిరుపేద కుటుంబాలను రెడ్డి విద్యార్థులనుద్దేశించి విదేశీ విద్యకు రూ.20లక్షలు ఆర్థికసహాయం చేయాలని కోరారు. అలాగే 50ఏళ్ల నిండిన రైతులకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వం వారిని గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో పోలెపల్లి రంజిత్‌రెడ్డి, పొరెడ్డి బుచ్చిరెడ్డి, మాదిరెడ్డి మోహన్‌రెడ్డి, ఎడవెల్లి మల్లారెడ్డి, కేశిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, పోలెపల్లి వెంకట్‌రెడ్డి, గుర్రాల వెంకట్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, నాగిడి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందచేత

జఫర్‌గడ్, ఆగష్టు 29, ప్రభాతవార్త:

మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాల కూనూరులో ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాసే 8వ తరగతి చదువుతున్న 15మంది విద్యార్థులకు హోప్ ఫర్ లైఫ్ సంస్థ వ్యవస్థాపకులు హిమజా రెడ్డి రూ.5వేల విలువైన వీజీఎస్ స్టడీ మెటీరియల్ అందచేశారు. ప్రతీ సంవత్సరం క్రమం తప్పకుండా ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ సాధిస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉండేందుకు ఈ సంవత్సరం కూడా స్టడీ మెటీరియల్ అందచేశారు. గత సంవత్సరం ఎన్ఎంఎంఎస్‌లో పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సంవత్సరం అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. సంస్థ ప్రతినిధి పల్లె రాజిరెడ్డి చేతులమీదుగా స్టడీ మెటీరియల్ అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పర్వేజ్ సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ ఎల్లాచారి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, రవి, వేణుగోపాల్, సిరాజ్, కరుణశ్రీ, శంకర్, ఉమామహేశ్వరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## అభివృద్ధితోనే నిధులు మంజూరు

మహబూబాబాద్, ఆగస్టు29, (ప్రభాతవార్త)



అన్నిరంగాలు అభివృద్ధి చెందుతున్నప్పుడే ప్రభుత్వం నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలో నీతి అయోగ్ కింద 500మండలాలు యాస్పిరేషన్ బ్లాక్ కింద ఎంపిక కాగా మహబూబాబాద్ జిల్లాలో గంగారం మండలాన్ని ఎంపికచేసినట్లు తెలిపారు. ఆ మండలంలో ప్రస్తుత పరిస్థితిని నమోదు చేయాలని సూచిస్తూ 5టీమ్‌లుగా ఏర్పడి ఆరోగ్యం క్రింద 7, వ్యవసాయం కింద 3, విద్యా కింద 11, ఐసిడిఎస్ కింద 7, మిగిలిన త్రాగునీరు, పారిశుద్ధ్యం, సామాజిక అభివృద్ధి తదితర వసతుల కల్పనపై మొత్తంగా 39అంశాలు ఉన్నాయని సెప్టెంబర్ 1,2తేదీలలో ఎన్.ఐ.ఆర్.డి శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టనున్నందున ఆయాశాఖల అధికారులు అవగాహన పొంది అభివృద్ధిని వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాధాన్యత అంశాలను పరిగణలోకి తీసుకొని దృష్టిపెట్టి ఆయా అంశాలలో ప్రగతి సాధిస్తేనే నిధులు మంజూరు అవుతాయన్నారు. ప్రజలకు అవసరమైన కార్యక్రమాలలో శ్రద్ధచూపుతూ రోజువారి నివేదికలు సిద్ధంచేసుకుంటే సాధించిన ప్రగతి కనిపిస్తుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఒ సన్యాసయ్య, సిపిఓ సుబ్బారావు, సిడిపిఓ నీలోఫర్ అజ్మీ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యాన్‌చంద్ సేవలు చిరస్మణీయం



మహబూబాబాద్ కల్చరల్, ఆగస్టు29, (ప్రభాతవార్త)

హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ క్రీడాలోకానికి చేసిన సేవలు చిరస్మీరణీయం అని మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి బి.అజయ్ అన్నారు. మంగళవారం ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నీలం బ్రదర్స్‌మైదానంలో కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ.. క్రీడాలోకానికి ధ్యాన్‌చంద్ చేసిన సేవలకు గాను భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడాకారులను సన్మానించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతరం క్రీకారులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు కౌన్సిలర్ బి.నీరజారెడ్డిధర్మన్న, నీలం వెంకన్న, సూర్యప్రకాష్, కుమార్, వెంకన్న, చేపూరి వెంకన్న, పెరుగు కుమార్, నాగెల్లి శ్రావణ్‌చరిత్‌రెడ్డి, చరణ్‌రెడ్డి, అనిర్వేశ్, ఈశ్వర్, మిన్ను, బాబి, జీవన్, చంద్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



మఠంపల్లి ఆగస్ట్ 29 (ప్రభాతవార్త)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలోమంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు నిర్వహించారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, పాల్గొన్నారు.

## బిజెపికి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు29, (ప్రభాతవార్త)

ఖమ్మంలో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు గోస బిజెపి భరోసా పేరుతో బహిరంగ సభ ఏర్పాటు చేయడం రైతులను మోసం చేయడానికి పెట్టిన సభ అని బిజెపి పార్టీకి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి శ్రీరాములు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని కార్పోరేట్లకు అప్పగించడం కోసం చేయాల్సిన ప్రయత్నాలన్ని చేసిందని ఢిల్లీలో రైతుల పోరాటాల ఫలితంగా తాత్కాలికంగా ప్రభుత్వం వెనక్కి దగ్గిందన్నారు. తిరిగి మూడు వ్యవసాయ చట్టాలను తీసుకరావడం కోసం ప్రయత్నాలు చేస్తుందని దానికి వ్యతిరేకంగా విశాల ఐక్య పోరాటాలు నిర్మించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో రైతులు, కూలీలు, కార్మికులు కలసికట్టుగా తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు నల్లపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఉన్నతి శిక్షణ ప్రారంభం



మహబూబాబాద్ రూరల్, ఆగస్టు29, (ప్రభాతవార్త)

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఉన్నతి శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు కంకరబోర్డ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నతి శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు తమతమ పాఠశాలలో విద్యార్థులకు చదువడం, రాయడం అనేటువంటి అభ్యసన సామర్థ్యాలను ప్రతి ఒక్కరు కూడా సాధించే విధంగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పూల్‌చంద్, ప్రధానోపా ధ్యాయులు మురళి, సుధాకర్, ఆర్‌పిలు ఆగుర్తి సురేష్, ప్రసాద్, హరీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి



హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 29 (ప్రభాతవార్త)

సిఎం కెసిఆర్ గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే ఓట్ల కోసం ప్రజలలోకి రావాలని తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసానిజ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశం మేరకు హుజూర్‌నగర్‌లోని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. 22 లక్షలకు పైగా ఇండ్లులేని బాధితులు ఉంటే కొన్ని కూడా నిర్మాణం చేయకుండానే పేద ప్రజలను మోసం చేశారని, ఇండ్ల స్థలంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల నుండి రూ.6లక్షలు ఇస్తానన్న హామీని కూడా విస్మరించారన్నారు. గృహలక్ష్మి పథకం కూడా ప్రజలను మభ్యపెట్టే పథకమేనన్నారు. 2లక్షల ఉద్యోగాలు ఖాళీలు ఉంటే వాటిని భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. రూ.లక్ష రైతు రుణమాఫీ చేస్తానన్న సిఎం కెసిఆర్ ఇంత వరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకపోవడం విడ్డూరమన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలోని డివో నారాయణకు అందించారు.

## దోస్త్ స్పెషల్‌డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ, ఆగస్టు29, (ప్రభాతవార్త)



ఇంటర్మీడియెట్ పాసైన విద్యార్థిని విద్యార్థులు మరిపెడ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ స్పెషల్‌డ్రైవ్ ఈనెల 28నుండి సెప్టెంబర్ 4వరకు కొనసాగిస్తు న్నందున ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.ప్రేమలత తెలిపారు. మున్సిపాలిటి కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆమె మాట్లాడుతూ.. ఇంగ్లీషుమీడియంలో 42, బికాం కంప్యూటర్‌లో 37, బిఎస్సి బిజెడ్సిలో 43 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. దోస్త్ ద్వారా ఆన్‌లైన్ చేసుకొని విద్యార్థులు సీట్లు పొందాలని కోరారు. దోస్త్ ద్వారా ఆన్‌లైన్ చేసుకొని విద్యార్థులకు సీట్లు పొందే అర్హత లేదన్నారు.

## వర్సటైల్ స్కూల్‌లో బాషా దినోత్సవం



మహబూబాబాద్ రూరల్, ఆగస్టు29, (ప్రభాతవార్త)

ప్రఖ్యాత తెలుగు కవి గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని వర్సటైల్ పాఠశాలలో తెలుగు బాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.డి ఖాలీద్ పాషా మాట్లాడుతూ.. ఈ రోజుల్లో ఇంగ్లీషు బాషా మోజులో పడి తెలుగు బాషను మర్చిపోవద్దని సూచించారు. రానున్న రోజుల్లో తెలుగుబాష అంతరించిపోయే ప్రమాదం ఉందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మరిపెడ, ఆగస్టు29, (ప్రభాతవార్త)

సీజనల్ వ్యాధులు దరిచేరకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ చిత్తనూరి అనూషవెంకన్న అన్నారు. మంగళవారం మండలంలోని ఎడ్జెర్ల గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉచిత హెల్త్‌క్యాంపు నిర్వహించారు. భవననిర్మాణ కార్మికులు, కల్లుగీత కార్మికులు, వ్యవసాయ కూలీలకు డాక్టర్ ఉపేందర్ వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనం నివసించే ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురికినీరు నిలిచిన చోట ఆయిల్‌బాల్స్ గాని, బ్లీచింగ్ ఫౌడర్‌గాని చల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుండి వీరన్న, ఉప్పలయ్య, రాంబాబు, విజయ్, గోపి, రమేష్, మధుసూదన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి

పెద్దవంగర, ఆగష్టు 29, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఎక్స్ రోడ్డును ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎక్స్ రోడ్డు వాసులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెద్దవంగర గ్రామం ఎక్స్ రోడ్డుకు 2.5కిలోమీటర్ల దూరం ఉండడంతో గ్రామస్థులు, వృద్ధులు, వితంతువులు రేషన్‌బియ్యం, పెన్షన్ తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎక్స్ రోడ్డులో ప్రభుత్వ కార్యాలయాలతోపాటు హైవేరోడ్డు ఉందని భవిష్యత్తులో ఎక్స్ రోడ్డులో అన్ని సౌకర్యాలకు అనుకూలంగా ఉంటుందని వారు మంత్రికి



తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పెద్దవంగర ఎక్స్ రోడ్డును గ్రామపంచాయతీగా చేసే విధంగా చూస్తానని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ రవి, వార్డు మెంబర్ ఎడ్ల సతీష్‌రెడ్డి, నాయకులు ధర్మారపు యాకయ్య, మధుసూదన్‌రెడ్డి, రాపాక నారాయణ, స్వామి, బాలాజీ, రాజు, జానీపాషా, యాకయ్య, చంద్రమౌళి, సతీష్, నివాస్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## భారత వాలిబాల్ జట్టు మాజీ కెప్టన్ కన్నాకు సన్మానం

ఇనుగుర్తి, ఆగష్టు 29, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన భారత వాలిబాల్ జట్టు మాజీ కెప్టన్ కన్నా వెంకటరమణకు మంగళవారం హైద్రాబాద్‌లోని కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా సన్మానించి, సత్కారించారు. ఈ సందర్భంగా వెంకటనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు ఆటల్లో రాణించాలని, ఆటలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.

## బిసి సంక్షేమసంఘం మండల కార్యదర్శిగా బాలరాజు

నెల్లికుదురు, ఆగష్టు 29, ప్రభాతవార్త



బిసి సంక్షేమసంఘం మండల కార్యదర్శిగా మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన నాగబెల్లి బాలరాజును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు జిల్లా కేంద్రంలోని గంగపుత్ర భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రాజకీయ పక్షాలు బిసిల పట్ల వివక్షతను చూపుతున్నాయన్నారు. రాబోవు ఎన్నికల్లో బిసిలకు టికేట్ల కేటాయింపులో సముచిత స్ధానం కల్పించాలని కోరారు. తన సేవలను గుర్తించి పదవికట్టబెట్టిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వర్కింగ్ అధ్యక్షులు చందా గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్, జిల్లా ప్రచార కార్యదర్శి రామరాజు ఉపేందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి స్వర్ణలత, బిసి యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతకుటుంబానికి నాయకుల పరామర్శ

పెద్దవంగర, ఆగష్టు29, ప్రభాతవార్త

మండలంలోని చిట్యాల గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు ఈదురి సైదులు తండ్రి వెంకటాద్రి(70) మరణించగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ మాజీ టిపిసిసి సభ్యులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డితో కలసి వెంకటాద్రి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. అధైర్యపడొద్దని కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని వారు భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రంగు మురళి, బిసి సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, తోటకూరి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ సిలిండర్‌పై కేంద్రం రాయితీ

నర్సింహులపేట, ఆగష్టు 29, ప్రభాతవార్త



గ్యాస్ సిలిండర్‌పై కేంద్రం ప్రభుత్వం రూ.2వందలు రాయితీ ఇస్తున్నందుకు తెలంగాణ ప్రజల పక్షాన భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు స్థానిక జడ్పిటీసి భూక్య సంగీత అన్నారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.... పేదవాడిపై రూ.2వందలు సబ్సిడీ ఇస్తున్నట్లు కేంద్ర క్యాబినేట్ నిర్ణయం తీసుకోవడం, సెప్టెంబర్ 1నుండి అమలులోకి రావడం హర్షింపతగ్గ విషయం అని, దీనితో బిజేపిపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుందన్నారు.

## చల్లంగా ఉండాలి,గెలిచి రావాలి

**నా రెండు నెలల పెన్షన్ ఎలక్షన్ ఖర్చులకు ఇస్తున్నా**

**ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆలేరు గ్రామ వృద్దురాలు దీవెనలు**

నెల్లికుదురు, ఆగష్టు 29, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం వచ్చాక నెలనెల పెన్షన్ ఇస్తున్నా పెద్దకొడుకు ముఖ్యమంత్రి కేసిఆర్ పలు కాలలపాటు తెలంగాణ ప్రభుత్వమే రావాలి, కేసిఆర్‌ను ముఖ్యమంత్రిగా, మానుకోట ఎమ్మెల్యేగా శంకర్‌నాయక్‌ను చూడాలనేది నా లక్ష్యం. నా రెండు నెలల ఖర్చులను పక్కపబెట్టుకుని నీవు (ఎమ్మెల్యేగా శంకర్‌నాయక్) కావాలనే తలంపుతో రెండు నెలల పెన్షన్‌ను నీకు ఉడుతా భక్తిగా ఎన్నికల ఖర్చులకోసం అందచేస్తున్నా నాయనా..నీవు తప్పకుంటా గెలుస్తావు అంటూ దీవించిన సంఘటన మండలంలోని ఆలేరు గ్రామంలో వృద్దురాలు మేఖపోతుల అనంతలక్ష్మి దీవెనలు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అందించిన సంఘటన చోటు చేసుకుంది. నెలనెల పెన్షన్లు తీసుకుంటున్న వృద్దులకు ముఖ్యమంత్రి కేసిఆర్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లపై ఉన్న ప్రేమ వెలకట్టలేనిది. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ కాలేరు వాణి, ఉప సర్పంచ్ షరీఫ్, సత్యనారాయణ, కృష్ణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

తరిగొప్పుల, ఆగష్టు 29, ప్రభాతవార్త:

కుటుంబ కలహాలతో మనస్థాపం చెందిన ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మండలకేంద్రంలోని సోలిపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని సోలిపురం గ్రామానికి చెందిన పండుగ రాజు (24) అనే వ్యక్తి వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఈ క్రమంలో ఆర్థిక సమస్యల వలన మద్యానికి అలవాటుపడడంతో ఈవిషయంలో తల్లి అతడిని మందలించగా ఇరువురి మధ్య ఘర్షణ చోటుచేసుకుందని, మృతుడు రాజు మనస్థాపానికి గురై సోమవారం సాయంత్రం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

## తెలుగు బాషా దినోత్సవం

ఇనుగుర్తి, ఆగష్టు 29, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలలిత ఆధ్వర్యంలో గిడుగు రాంమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదవులకు కేసిఆర్ ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు(దంతాలపల్లి),ఆగష్టు 29,ప్రభాతవార్త

యాదవులకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ యాదవులకు కేసిఆర్ ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని మహాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని బొడ్లాడ గ్రామంలో 2వ విడుత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో బాగంగా గొర్రెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు కోఆర్డీనేటర్ బాలాజీనాయక్, నెల్లికుదురు మండల జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, నెల్లికుదురు మండల రైతు కోఆర్డీనేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిటీసి మధు, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్ యాదవ్, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్, రామచంద్రయ్య, వెంకన్న, మాజీ సర్పంచ్ జలగం నరేందర్, సుమన్, వార్డు సభ్యులు, గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీ బిడ్డను ఆదుకునేదెవరు

## మెడిసిన్‌కు అడ్డొస్తున్న పేదరికం

## వివరాలు సేకరించిన ఐటిడిఏ పిఓ

**గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**

రెక్కాడితేగానీ డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన ఆ యువతి ఉన్నత చదువులకు వారి పేదరికమే అడ్డుతగులుతోంది. కష్టపడి చదివి మెడిసిన్‌లో సీటు సంపాదించినా ఫీజు కట్టడానికి కూడా డబ్బులు లేని పరిస్థితిలో దిక్కుతోచని పరిసి ్థతిలో ఆవేదనకు గురవుతోంది. అడ్మిషన్ గడువు ముగుస్తున్న క్రమంలో స్థానికులు కొందరు అందించిన సహకారంతో ఆ ప్రక్రియ నుండి బయట పడినప్పటికీ ఐదేళ్లపాటు కొనసాగించాల్సి న చదువు ముందుకెలా వెళుతుందోనన్న ఆందోళనలో ఆ యువతితో పాటు కుటుంబ సభ్యులు సతమత ామవుతు న్నారు. మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన కొటెం వెంకన్నకు ఇద్దరు కూతర్లు కాగా కూలీ పనులతో జీవనం కొనసాగిస్తున్నాడు. పెద్ద కూతురు కుసుమాంజలి గత సంవత్సరం ఇంటర్మీడియట్ పూర్తి చేసి మెడిసిన్‌లో ప్రవేశం కొరకు నీట్ రాసింది. నీట్‌లో 90 శాతం మార్కులు సాధించి మెడిసిన్‌కు అర్హత సంపాదించింది. కాళోజి యూనివర్సిటీ పరిధిలోని కరీంనగర్‌కు చెందిన ఓ వైద్య కళాశాలలో సీట్ కూడా సంపాదించింది. ఇంతవరకు బాగానే ఉన్నా అడ్మిషన్ కొరకు కట్టాల్సి న ఫీజు డబ్బుల విషయంలో కుసుమాంజలికి బ్రేక్‌పడే పరిస్థితి ఏర్పడింది. పేదరికంలో ఉన్న తల్లిదండ్రులు అంత డబ్బు సమకూర్చలేని పరిస్థితిలో వచ్చిన సీటు దక్కకుండా పోతుందేమోనన్న బెంగతో కుసుమాంజలి భోజనం కూడా చేయకుండా చింతిస్తూ కూరు ్చంది. అయితే ఈ విషయం ఆనోటఈనోట తెలుసుకున్న ఆ గ్రామానికి చెందిన ఆదివాసీ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు తమ వంతు సాయమందించి కుసుమాంజలికి అడ్మిషన్ చేజారిపోకుండా ఆదుకున్నారు. వారు సమకూర్చిన మొత్తానికి మరికొంత అప్పు చేసి ఎట్టకేలకు కళాశాలలో అడ్మిషన్ ఫీజు కట్టారు. తొలుత ఈ గండం నుండి బయటపడ్డా మెడిసిన్ పూర్తి చేయడానికి ఐదేళ్లపాటు అవసరమున్న డబ్బు సమకూరు ్చకోవడమెలా అన్న ఆవేదన ఆ కుటుంబాన్ని వెంటాడుతోంది. మెడిసిన్‌లో సీటు



సంపాదించి దానిని కొనసాగించే ఆర్థిక స్థోమత లేని కుసుమాంజలికి చేయూతనిచ్చి ఆమెను ఆదోకోవాలంటూ కొంతమంది మంగళవారం సోషల్‌మీడియా ద్వారా విజ్ఞప్తి చేసారు. దీంతో ఈ విషయం ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ధృష్టికి పోవడంతో ఆయన కుసుమాంజలి కుటుంబ వివరాలు సేకరించాలని స్థానిక ఐటిడిఏ అధికారులను ఆదేశించినట్లు సమాచారం, ఈమేరకు ఎటిడిఓ భాస్కర్ మంగళవారం సాయంత్రం మచ ్చర్ల గ్రామాన్ని సందర్శించి సదరు వివరాలు సేకరించినట్లు తెలిసింది. ఏది ఏమైనా నిరుపేద ఆదివాసీ బిడ్డకు దక్కిన ఈ అవకాశం చేజారి పోకుండా విద్యాభిమానులు తమ చేయూతనివ్వాలని కోరుతున్నారు. ఐటిడిఏ ద్వారా తగిన ఆర్థికసాయమందించి కుసుమాంజలిని డాక్టర్‌గా తీర్చిదిద్దాలని కోరుతున్నారు.




# రాష్ట్రంలో అన్నివర్గాలకు సమన్యాయం

**-ఎమ్మెల్యే శంకర్‌నాయక్**

**కేసముద్రం రూరల్, ఆగస్టు29, ప్రభాతవార్త**

రాష్ట్రంలో అనేక సంక్షేమపథకాలు ప్రవేశ పెడుతూ సిఎం కేసీఆర్ అన్నివర్గాలకు సమన్యాయం చేస్తున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని ఈదులపూసపల్లి గ్రామంలో గొర్రెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పేదల పార్టీ అని, రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తుందన్నారు. ఏండ్ల తరబడి పరిపాలన చేసిన గత పాలకులు చేయలేని అభివృద్ధిని సిఎం కేసీఆర్ కేవలం తొమ్మిదేండ్లలోనే చేసి చూపించారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్రామాలకు కొత్తబిచ్చగాళ్లు వస్తున్నారని వారు చేప్పే మాయమాటలు ఎవరు నమ్మొద్దన్నారు. పార్టీకి అండగా ఉన్న ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటామన్నారు. దీనిలో భాగంగా రమేష్‌కు వైద్యఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధి నుండి రూ. 2.50లక్షలు మంజూరు కాగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్ రావుల విజితరవిచందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దర్గేష్, వైస్ ఎంపిపి నవీన్‌రెడ్డి, నజీర్ అహ్మద్, శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు



**గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**

సేంద్రీయ పద్ధతుల ద్వారా వ్యవసాయ సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని లోడి స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ ఎస్.ఇన్నారెడ్డి అన్నారు. మండలంలోని కోబల్‌తండాలో ఉజ్వల ప్రాజెక్టు కారితాస్ ఇండియా వారి సహకారంతో మంగళవారం సే ంద్రీయ వ్యవసాయ పద ్ధతులపై రైతులకు అవగాహన కలిగించారు. ఆరోగ ్యకర పంటలు కావాలంటే సే ంద్రీయ వ్యవసాయం అలవాటు చేసుకోవాలన్నారు. రసాయన ఎరువులకు బదులు ఆవుపేడతో జీవామృతం, ఘన జీవామృతం తయారు చేసుకొని వాడుతూ ఆరోగ్యకరమైన పంటలు పండించుకోవాలన్నారు. జీవా మృతం ఉపయోగించడం వల్ల ఈ ద్రావణం మట్టిని బలంగా చేసి కోటా నుకోట్ల శిలీంద్రాలు, సూక్ష్మజీవులను ఉత్పత్తి చేస్తాయన్నారు. జీవామృత ద్రావణాన్ని పంటలకు వాడే విధానాలను ఈ సందర్భంగా రైతులకు వివరించారు. అదేవిధంగా రైతులకు జామ, దానిమ్మ, కూరగాయల విత్తనాలను పంపిణి చేసారు. జిల్లా కోఆర్డినేటర్ కె సురేష్, పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్‌పార్టీ

**కేసముద్రం రూరల్, ఆగస్టు29, ప్రభాతవార్త**

మండలంలోని గ్రామాలలో సెప్టెంబర్ 2,3తేదీలలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తామని దన్నసరి కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొండ సురేష్ అన్నాడు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గతంలో కాంగ్రెస్‌పార్టీ చేసిన అభివృద్ధిని తెలియజేస్తామన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చాక చేయబోయే అభివృద్ధి పనులు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత గ్యాస్‌ల పంపిణీ తదితర హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకరావడమే లక్ష్యంగా సమిష్టిగా

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**



గూడూరు, చంద్రుగూడెం ఎస్సీ కాలనీలకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీదురు వెంకన్న తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వీరు ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరినట్లు వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప ్షన్ సభ ్యుడు రహీం, వేణుమాధవరెడ్డి, శివ, ఐలయ్య, ఎల్లయ్య, హరీష్, యాదగిరి, సారయ్య, రత్నం, సతీష్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వీపర్ మృతి-పలువురి నివాళి

గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త

మండలంలోని అయోధ్యాపురం ఉన్నత పాఠశాలలో గత కొన్నేళ్లుగా పార్ట్‌టైం స్వీపర్‌గా పని చేస్తున్న బాషికాల రాములు మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఆరోజు ఉదయం తన ఇంటివద్ద ఒక్కసారిగా అస్వస్థతకు గురైన రాములు కొద్దిసేపటికే కన్ను మూసాడు. కాగా ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు, రాజకీయపార్టీల ప్రముఖులు రాములు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు రాములు గూడూరు ఎంపిటిసి, సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు కత్తి స్వామి మామ కావడంతో మాజీ కేంద్రమంత్రి పోరికబలరాంనాయక్, బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డిలతో పాటు ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు రాములు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఆదివాసీల కోసం పాటు పడే వారినే గెలిపించుకోవాలి : తుడుందెబ్బ



**కొత్తగూడ ఆగస్టు 29 ప్రభాతవార్త**

ఆదివాసీ చట్టాలను అమలు కోసం పాటు పడే వారినే గెలించుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి అన్నారు.మంగళవారం గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో షెడ్యూల్ ఏరియా హక్కులు,చట్టాల అమలు కోసం పాటు పడే వారికే ములుగు నియోజక వర్గంలో ప్రాధాన్యతను ఇవ్వాలని ఏజెన్సీ ఏరియా ప్రజలకు కోరనైనది.ములుగు నియోజకవర్గంలో జనాభా ప్రతి పాధికనా ఎస్టీ రిజర్వే షన్ స్థానంగా ఏర్పాటయిందని,ఇక్కడ ఆదివాసీల హక్కులు చట్టాల అమలు లో ఉన్నాయని,చట్ట విరుద్ధంగా అక్రమంగా వలస వచ్చిన ఆదివాసేతఃరులకు ఇక్కడ ఎలాంటి హక్కులు వర్తివచవని 5వ షెడ్యూల్ ప్రాంతంలో భూర్జవ రాజకీయ పార్టీల ముసుగులో వలస గిరిజనేతరులు ఆదివాసీల పైన పెత్తనం కొనసాగిస్తూ దోపిడి,అణిచివేతకు గురిచేస్తూ ఉంటే రిజర్వేషన్‌లో ప్రజా ప్రతినిధులుగా గెల్చిన వారు తమ స్వార్థ రాజకీయ అవకాశం కోసం గిరిజనేతర వర్గాలకు పెద్ద పీట వేయడం ఆదివాసీ మనో భావాలను దెబ్బ తీయడమేనని అన్నారు.ఇలాంటి కుట్రపూరిత రాజకీయ నాయకుల భరతం పట్టేందుకు రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఆదివాసులకు బహిరంగంగా హామీ ఇవ్వాలని,అలాంటి వారిని మాత్రమే ఆదివాసీలు ఆదరించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఈక. విజయ్ కుమార్,అల్లెం. జంపయ్య, కుంజ. నర్సింగరావు, వజ్జ. రవి, ఈక. బుచ్చయ్యలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ క్రీడా దినోత్సవం




**కొత్తగూడ ఆగస్టు 29 ప్రభాతవార్త**

ప్రపంచ క్రీడా దినోత్సవాన్ని ఏకలవ్య పాఠశాల,గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల బాలికల, బాలుర మరియు క్రీడా పాఠశాల విద్యార్థులచే భారిగా ర్యాలీ నిర్వహించి క్రీడా వీరుడు ధ్యాన్‌చంద్ పేరుతో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్తగూడ, గంగారం, గూడూరు మండలాల క్రీడా జోనల్ సెక్రేటరీ సిహెచ్.కొమ్మాలు మాట్లాడుతూ భారతదేశ క్రీడా చరిత్రలోనే కాకుండా ప్రపంచ క్రీడా చరిత్రలో నేడు భారతదేశానికి ఒక ప్రత్యేకమైన క్రీడా స్వర్ణయుగం.అతి పెద్ద క్రీడా పోటీ ఒలింపిక్‌లో భారతదేశ జాతీయపతాకాన్ని ఎగురవేసే ఎందరో మహనీయులు క్రీడాస్పూర్తి, దేశభక్తి చాటిన వారిలో ముఖ్యలుగా మేజర్‌ధ్యాన్‌చంద్ అని అన్నారు.ఆయన స్పూర్తితో విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని నేర్చుకొని ఉన్నత శికరాగ్ని అదిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిడిలు ఈసం. నాగేశ్వరావు, సిద్దబోయిన.వెంకన్న, వై. వియజలలిత, పీఈటీలుఎస్.శ్వేత, రజిత,డి. సుధాకర్, బి.నరేష్, అథేటిక్స్ కోచ్‌లు దణాజీ, సుధీర్, ఉపాధ్యాయులు ఆర్.పాపరావు, ఎస్.సుబ్బారావులతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయంలో కులవృత్తులను ఆదుకున్నది లేదు...

అన్ని వర్గాల వారిని ఆదుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

అర్హులందరికీ దశల వారీగా లక్ష సాయం అందిస్తాం..

రానీ వారు ఎవరూ కూడా నైరాశ్య పడవద్దు..

లక్ష రూపాయల ఆర్థిక సాయం నిరంతర ప్రక్రియ

బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

పుట్ట మధుతోనే కాటారం రెవెన్యూ డివిజన్ సాధ్యమైంది

జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్

**కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ బిసీ బంధు పేరుతో అన్ని వర్గాల కులవత్తి దారులు ఉన్నతులుగా, ఆర్థికంగా ఎదగాలనే ధృఢ సంకల్పంతో రూ.లక్ష పూర్తి సబ్సిడీని అందించేందుకు శ్రీకారం చుట్టారని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్‌హాల్‌లో బిసీ కులవృత్తిదారులకు రూ.లక్షల సబ్సిడీని అందించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్‌లు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు. అర్హులందరికీ దశలవారీగా ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, బిసీ కులవృత్తుల లక్ష రూపాయల ఆర్థిక సాయం నిరంతర ప్రక్రియ అని అన్నారు. ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. గృహలక్ష్మి పథకం కింద మంథని నియోజకవర్గంలో సుమారు 10వేల మంది లబ్దిదారులకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో కాటారం సబ్ డివిజన్ పరిధిలో సుమారు 6వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. బిసీ కులవృత్తులకు, మైనారిటీలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం పథకం నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం కొనసాగిస్తుందిన, ప్రతి నెల కొంతమంది లబ్దిదారులను ఎంపిక చేసి లక్ష రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని, దీనిపై కొంతమంది అసత్యపు ప్రచారాలు అపవాదాలు ప్రచారం చేస్తున్నారని వీటిని నమ్మవద్దని వారు సూచించారు. చివరి లబ్దిదారుని వరకు లక్ష రూపాయల చెక్కు అందిస్తామని, ప్రతి నెల అర్హులను ఎంపిక చేసి లక్ష రూపాయల చెక్కుల పంపిణీ చేస్తామని, దీనిపై అపోహలు సృష్టించే వారిని నమ్మవద్దని వారు అన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా కులవృత్తులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏఒక్కరిని కూడా ఆదుకున్న చరిత్ర లేదని అన్నారు. కేవలం ఓట్ల కోసం మాత్రమే కాంగ్రెస్ పార్టీ, మంథని నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారని అన్నారు. కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి కేసిఆర్‌తో పుట్ట మధు ఒప్పించారని, పట్టువదలని విక్రమార్కుడిలా మూడు రోజుల్లో కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయ్యేలా పుట్ట మధు కృషి చేశారని అదేవిధంగా మల్హర్‌రావు మండలం పెద్దతూండ్ల నుండి భూపాలపల్లికి రవాణా మార్గం కోసం అటవీశాఖ అనుమతులు క్లియర్ అయ్యేలా పుట్ట మధు కృషి చేశారని అన్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు వీటంతటినీ తామే చేశామని డప్పుకొంటు అసత్యపు ప్రచారాలను సోషల్ మీడియాలో తెరలేపుతున్నారని అన్నారు. ప్రజలు వీటినంతటిని నమ్మవద్దని, రాష్ట్రంలో, మంథని నియోజకవర్గంలో మరింతగా అభివృద్ధి జరుగాలంటే రానున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పట్టం కట్టాలని, మంథనిలో పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం బిసీ బంధుకు కింద మంజూరైన రూ.లక్ష చెక్‌లను లబ్దిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా బిసీ వేల్ఫేర్ అధికారిణీ టి.శైలజ, జిల్లా బిసీ వేల్ఫేర్ సూపరిండెంట్ మొగిలి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట జనార్ధన్, కల్వచర్ల రాజు, కాళేశ్వరం దేవస్థానం ఛైర్మన్ లింగంపల్లి శ్రీనివాస రావు, మహదేవపూర్ పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల తిరుపతయ్య, కాటారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నెన్నెల గట్టయ్య, ఎంపిడిఓలు మాలోత్ శంకర్ నాయక్, పెద్ది ఆంజనేయులు, నర్సింహమూర్తి, బిఆర్ఎస్ నాయకులు జోడు శ్రీనివాస్, నరివెద్ది శ్రీనివాస్, రేగులగూడెం ఎంపిటీసీ బండం రాజమణీ, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, తైనేని సతీష్, వంగల రాజేంద్ర చారి, శ్రీరాముల రజనీకాంత్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ఆశాలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని

# మంత్రి ఎర్రబెల్లి ఇల్లు ముట్టడి

-సిఐటియు నాయకుల అరెస్టు

**ప్రభాతవార్త- హన్మకొండ:**

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇల్లు ముట్టడి చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు సిఐటియు నాయకులకు మధ్యన తోపులాట జరిగింది.

సిఐటియు నాయకులకు ఆశా కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. కనీస వేతనాలు ఇవ్వాలని ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని సిఐటియు జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇళ్లు ముట్టడికి ముందు హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్ నుండి అంబేద్కర్ సర్కిల్ మీదుగా మంత్రి ఇంటి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా క్యాదర్శి రాగుల రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి మాట్లాడుతూ గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఆశలకు కనీస వేతనాన్ని అమలు చేస్తామని చెప్పి కాలయాపన చేసిందని వారు విమర్శించారు. పారితోషికాలు కాకుండా కనీస వేతనం 18 వేలు రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి, సిఐటియు నాయకులు, ఎస్ రజిత, కన్నూరి కల్పన, కే. పద్మ, ఒర్రె పుతిలి ఎం.జ్యోతి, ఎల్ సంధ్య, సిహెచ్ రాజేశ్వరి, సిహెచ్ శ్రీవాణి, ఎస్.రమ, యాకుబ్, బొక్క సునంద, రజిని, ఎస్ పద్మ, మాచర్ల రజిత, సుమలతతో పాటు వందలాది మంది ఆశాలు పాల్గొన్నారు.





## స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను తెలుసుకోవాలి

-సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ ఫోటో ఎగ్జిబీషన్ ప్రారంభించిన జీడబ్ల్యూఎంసీ కమీషనర్ రిజ్వాన్ బాషాషేక్




**ప్రభాతవార్త- హన్మకొండ:**

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన సమరయోధుల పాత్ర గురించి నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ రిజ్వాన్ బాషా షేక్ ఐఏఎస్ తెలిపారు. భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్(సీబీసీ) వరంగల్ క్షేత్ర కార్యాలయం ఆధ్వర్యంలో డాక్టర్ నేరేళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో ఎగ్జిబీషన్‌ను మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అరుదైన చిత్రలను కమీషనర్ రిజ్వాన్‌బాషా షేక్ ఆసక్తిగా వీక్షించారు. అనంతరం సీబీసీ వరంగల్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ నూరునేని ఐఐఎస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజల్వలన చేసి ప్రారంభించి సీబీఐ వరంగల్ ఆధ్వర్యంలో జీజీహెచ్ఎస్ విద్యార్థులకు నిర్వహించిన పెయింటింగ్, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం సభాధ్యక్షత వహించి సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యునికేషన్స్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ నూరునేని ఐఐఎస్ మాట్లాడుతూ భాతర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అజాదికా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా తెలుగు స్వాతంత్ర్య సమరయోధులను చెందిన అరుదైన చిత్రాలతో ఈ ఫోటో ఎగ్జిబీషన్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గురువారం వరకు కొనసాగే ఈ చిత్ర ప్రదర్శనను ఉచితంఆ వీక్షించవచ్చునని ఆయన తెలియజేశారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు29, ప్రభాతవార్త**

ద్యాన్ చంద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డిఆర్‌డిపి సన్యాసయ్యలు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే విశాలమైన క్రీడా మైదానాలు ఉన్నాయని వ్యాయామ ఉపాద్యాయులు వాటిని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీస్తూ గ్రామస్థాయి నుండి జాతీయస్థాయికి ఎదిగే విధంగా కృషిచేయాలన్నారు. అనంతరం ఇనుగుర్తి వ్యాయామ ఉపాద్యాయుడు రాజేందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సెక్రటరీ జ్యోతి, సుశీల, చాంప్లనాయక్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల పరామర్శ

**పరకాల, ఆగస్టు 29, ప్రభాతవార్త**

మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన దయ్యాల కార్తిక్ సతీమణి అనూష మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనూష మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బల్లు రమేష్, మంద నాగరాజు, అల్లం రఘునారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, మాచపోయిన అజయ్, కట్టగాని రాకేష్, ఉడుత సంపత్ తదితరులు పాల్గొన్నారు.